TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 84 | సోమవారం 11-11-2024 | పేజీలు : 5 | వెల :4/-

## కురుమూర్తి అంటేనే
# మరో తిరుపతి




- సీఎం రేవంత్
- కొండపైకి రోడ్డు కోసం 110 కోట్లతో పనులు మక్తల్, నారాయపేట ప్రాజెక్టును ప్రారంభిస్తాం
- కేసీఆర్ హయాంలో అన్నీ పెండింగ్ పనులే
- ఆ ప్రాజెక్టులన్నీ తప్పకుండా పూర్తి చేస్తం
- నా సొంత జిల్లా పాలమూరుకు మేలు చేస్తా
- ఎవరైనా అడ్డుకోవాలని చూస్తే యువత ఊరుకోదు
- ఏ దేశం పోయినా సొంత జిల్లాకోసమే తపన
- సీఎంతో పాటు పాల్గొన్న మంత్రులు వెంకటరెడ్డి, దామోదర

**హైదరాబాద్: కురుమూర్తి క్షేత్రం అంటే మరో తిరుపతి అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. మహబూబ్‌నగర్ జిల్లా చిన్న చింతకుంట అమ్మాపురంలోని కురుమూర్తి వేంకటేశ్వరస్వామిని ఆదివారం దర్శించుకున్న అనంతరం పలు అభి వృద్ధి పనులకు మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర రాజనర్సింహలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కొండపైకి రోడ్డుకు ₹110కోట్లు కేటాయించినట్టు తెలిపారు. త్వరలోనే మక్తల్-నారాయణపేట ప్రాజెక్ట్ ప్రారంభిస్తామని అన్నారు.**

కేసీఆర్ హయాంలోని పదేళ్ల పాలనలో ఏ ప్రాజెక్ట్ పూర్తి కాలేదని సీఎం రేవంత్ విమర్శించారు. అన్ని ప్రాజెక్టులు పూర్తి చేయడానికి అడుగులు వేస్తున్నాం. కొంత మంది కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారు. మా జిల్లాలో అభివృద్ధి పనులను ఎవ్వరైనా అడ్డుకోవాలని చూస్తే.. జిల్లా యువత వారిని అడ్డుకుంటారని రేవంత్ తెలిపారు. కేసీఆర్‌ను పాలమూరు ప్రజలే పార్లమెంట్‌కు పంపారని గుర్తు చేశారు. పాలమూరుకు మేము నిధుల వరద పారిస్తామని తెలిపారు. నా మీద కోపంతో జిల్లా అభివృద్ధికి అడ్డుపడకండి అని సూచించారు. తాను ఎక్కడికి పోయినా ఏ దేశం పోయినా నా సొంత జిల్లా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ మహబూబ్ నగర్ జిల్లాలో పర్యటించారు. చిన్న చింతకుంట మండలం అమ్మాపురంలోని కురుమూర్తి స్వామి ఆలయాన్ని సందర్శించారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తన పర్యటనలో భాగంగా రేవంత్ రెడ్డి కురుమూర్తి స్వామి ఆలయ ఘాట్ రోడ్, ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ పనుల వ్యయం రూ.110 కోట్లు.ఇక సొంత జిల్లాకు వచ్చిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. పాలమూరుకు గతంలో అన్యాయం జరిగిందని అన్నారు. పాలమూరు ప్రజలు ఓట్లు వేస్తేనే కేసీఆర్ రెండు పర్యాయాలు సీఎం అయ్యారని, కానీ కేసీఆర్ హయాంలో పాలమూరుకు పరిశ్రమలు రాలేదు, ప్రాజెక్టులూ రాలేదని విమర్శించారు. ఇప్పుడు అధికారంలో ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం అని, పాలమూరును సర్వతోముఖాభివృద్ధి చేస్తామని చెప్పారు.

## తగిన వ్యక్తులకే పదవులిచ్చాం..
# బాధ్యతగా పనిచేయండి
## సీఎం చంద్రబాబు

- ఏపీలో రెండో విడత నామినేటెడ్ పదవుల కేటాయింపు
- కొత్తగా నామినేటెడ్ పదవులు పొందినవారికి చంద్రబాబు శుభాకాంక్షలు
- తగిన వ్యక్తికి తగిన గౌరవం విధానంతో పదవులు కల్పించామని వెల్లడి



విజయవాడ: ఏపీలోని కూటమి ప్రభుత్వం రెండో విడత నామినేటెడ్ పోస్టులు ప్రకటించిన సంగతి తెలిసిందే. నామినేటెడ్ పదవుల మొదటి లిస్టులో 20 చైర్మన్ పోస్టులు, ఒక వైస్ చైర్మన్ పోస్టు భర్తీ చేసిన ప్రభుత్వం%ా% రెండో లిస్టులో ఏకంగా 62 మందికి చైర్మన్ పదవులు, సలహాదారు పదవులు కట్టబెట్టింది. సుదీర్ఘ కసరత్తు తరువాత%ా% పదవుల కోసం వచ్చిన 30 వేల దరఖాస్తులను స్వయంగా పరిశీలించిన ముఖ్యమంత్రి నేతలను వివిధ పోస్టులకు ఎంపిక చేశారు.
వీటిలో 60 రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ పదవులు కాగా%ా% క్యాబినెట్ హోదాతో రెండు సలహాదారు పోస్టులు ఉన్నాయి. పదవులు పొందిన అందరికీ ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపి%ా% వారికి అభినందనలు

మిగతా 2లో

## ప్రభుత్వ వైఫల్యాలపై వారోత్సవాలు నిర్వహిస్తాం: కేటీఆర్

- రేవంత్ రెడ్డి బీసీలకు క్షమాపణ చెప్పాలి
- కొత్త మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తా అంటే ఎవరు నమ్ముతారు
- ఒక్క బీసీ బిడ్డకు అయినా రుణం ఇచ్చారా
- డిక్లరేషన్లన్నీ పాములై రేవంత్ మెడలో పడతాయి



హనుమకొండ: ఏం చేశారని కాంగ్రెస్ పార్టీ విజయోత్సవాలు చేస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. తాము కూడా కాంగ్రెస్ పరిపాలన వైఫల్య వారోత్సవాలను నిర్వహిస్తామని అన్నారు. హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి బాంబుల శాఖ ఇవ్వాలని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్ర వెళ్లి అబద్ధాలు, హౌలా మాటలు మాట్లాడుతున్నారని కేటీఆర్ అన్నారు. ఎవని అయ్యా సొమ్ము అని అబద్ధాలతో ఫుల్ పేజీ యాడ్లు వేస్తున్నాడని విమర్శించారు. సరిగ్గా సంవత్సరం కింద ఇదే రోజు కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ పార్టీ బీసీలకు అనేక హామీలు ఇచ్చిందని తెలిపారు. ఆడపిల్లల ఓట్ల కోసం బలహీన వర్గాల ఓట్ల కోసం దొంగ హామీలను ఇచ్చారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కటంటే ఒక్క బీసీ డిక్లరేషన్ హామీ అయినా అమలు చేసిందా అని నిలదీశారు. కొత్త పథకాల విషయం దేవుడెరుగు.. ఉన్న వాటిని కూడా కాంగ్రెస్ ఎత్తేసిందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం వెనకబడిన వర్గాలకు వెన్నుపోటు పొడిచిందని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేతి వృత్తులకు చేయూతనిస్తూ బలహీన

మిగతా 2లో

## వడ్ల బోనస్ ఎగ్గొట్టేందుకే లేట్.. మిత్తీతో సహా కేంద్రమే ఇస్తోంది



హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ ఎగ్గొట్టెందుకు వడ్ల కొనుగోళ్లు చేయకుండా జాప్యం చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. బ్రోకర్ల నుండి కమీషన్లు దండుకునేందుకు రైతుల ప్రయోజనాలను బలి పెడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. శంకరపట్నం మండలం కొత్తగట్టు వద్ద బీజేపీ నాయకులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్ల పైసలన్నీ మిత్తీతోసహా కేంద్రమే చెల్లిస్తోందన్నారు. వడ్లు కొనడానికి నొప్పి ఏందని ప్రశ్నించారు. వడ్ల కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన యాక్షన్ ప్లాన్ కు, ఆచరణకు పొంతనే లేదన్నారు. కొనుగోలు కేంద్రాలు కూడా నేటికీ పూర్తిగా ప్రారంభించలేదని మండిపడ్డారు.

మిగతా 2లో

## ఐఏఎస్‌ల జోలికెళ్తే సుమోటో కేసు..

- మాది మెతక ప్రభుత్వ కాదన్న ఉప ముఖ్యమంత్రి పవన్
- అటవీశాఖ సంరక్షణకు కృషి చేస్తాం
- ఎలాంటి సంస్కరణలకైనా సిద్ధం
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సాయం కోరుదాం



గుంటూరు: మాది మంచి ప్రభుత్వమే.. కాని మెతక ప్రభుత్వం కాదు. ఐఏఎస్‌లకు వార్నింగ్ ఇస్తే సుమోటోగా కేసులు పెడతాం.. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల అడిగితే భద్రత కల్పిస్తాం. మహిళా భద్రత విషయంలో సమాజంలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. అధికారుల మీద చిన్న గాటు పడినా చూస్తూ ఊరుకోం. 20ఏళ్లు అధికారంలో ఉంటామని అధికారులను ఇష్టం వచ్చినట్లు ఉపయోగించుకున్నారు. గంజాయి మన్యంతో పాటు రెవెన్యూ


మిగతా 2లో

## బాలా సాహెబ్,సావర్కార్‌లను అవమానించినవారితో ఉద్ధవ్ జత కట్టారు




ముంబయి : శివసేన (యుబిటి) అధినేత ఉద్ధవ్ థాక్కరే కాంగ్రెస్‌తో జత కట్టారని, ఆ పార్టీ నాయకులు శివసేన వ్యవస్థాపకుడు బాలాసాహెబ్ థాక్కరేను. హిందుత్వ సిద్ధాంతకర్త వీర్ సావర్కార్‌ను అవమానించారని కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ఆదివారం ఆరోపించారు. మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల కోసం బిజెపి మేనిఫెస్టోను విడుదల చేసిన అనంతరం అమిత్ షా ప్రసంగిస్తూ, తమ పార్టీ దేశంలో మతం ఆధారిత రిజర్వేషన్లను అనుమతించబోదని స్పష్టం చేశారు. '(శివసేన (యుబిటి), కాంగ్రెస్, ఎన్‌సిపి (ఎస్‌పి)తో కూడిన) మహా వికాస్ అఘాడి (ఎంవిఎ)కు విశ్వసనీయత లేదని బిజెపి సీనియర్ నేత అమిత్ షా చెప్పారు. 'మహా వికాస్ అఘాడిపై నమ్మకం పాతాళంలోకి

మిగతా 2లో



## గాజా, లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడి
## 37 మంది మృతి

డెయిర్ అల్‌బలా (గాజా స్ట్రిప్): ఉత్తర గాజా లోని శరణార్థుల శిబిరంపై ఆదివారం తెల్లవారు జామున ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 17 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో తొమ్మిది మంది మహిళలు ఉన్నట్టు గాజా సిటీ అల్ అహ్లీ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ ఫదేల్ నయీమ్ వెల్లడించారు.మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. జబాలియాలోని శరణార్థుల శిబిరంపై ఈ దాడి జరిగిందని, గత నెల రోజులుగా జబాలియా, దాని పరిసర నగరాలు బీయిట్ లాహియా, బీయిట్ హనోన్‌ను లక్షంగా చేసుకుని ఇజ్రాయెల్ దాడులు జరుపుతోంది. అయితే ఇజ్రాయెల్ సైన్యం మాత్రం తాము మిలిటెంట్లను లక్షంగా చేసుకున్నామని, జనావాస ప్రాంతాల్లో దాగుండి వారు తమ కార్యకలాపాలు సాగిస్తున్నారని పేర్కొంది

## హసీనా అప్పగింతకు



భారతదేశం నుంచి మాజీ ప్రధాని షేక్ హసీనా రప్పింతకు బంగ్లాదేశ్ ప్రభుత్వం తన విశ్వప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఆమెను తమకు అప్పగించేలా భారత్‌పై ఒత్తిడి తేవాలని బంగ్లా ప్రభుత్వం ఇంటర్‌పోల్ సాయం తీసుకోనుంది. షేక్ హసీనా, ఆమె మంత్రివర్గ సభ్యులు ప్రజా ఉద్యమాల అణచివేత ఇతర నేరాలలో ఎదుర్కొంటున్న కేసులను తమ ప్రభుత్వం ట్రిబ్యునల్ పరిధిలో విచారిస్తుంది, తగు శిక్షలు విధిస్తుందని బంగ్లాదేశ్ ప్రభుత్వ వర్గాలు పేర్కొంటూ వస్తున్నాయి. హసీనా ఫరారీలో ఉన్నారు. మరికొందరు కూడా చట్టానికి దొరకకుండా తప్పించుకుని తిరుగుతున్నారు. వీరిని తమ దేశ దర్యాప్తు సంస్థల పరిధిలో విచారించాల్సిన అవసరం ఉందని, ఈ దిశలో ఇంటర్‌పోల్ సాయం ఖచ్చితంగా తీసుకుంటామని ప్రభుత్వ అధికారులు తెలిపారు.

# మాట ఇచ్చాం.. అమలు చేస్తున్నాం

తెలియజేశారు. పదవులను బాధ్యతగా భావించి ప్రజల కోసం నాయకులు పనిచేయాలని సూచించారు. %"పదవుల ఎంపికపై సుదీర్ఘమైన, పటిష్టమైన కసరత్తు చేశాము. ఎంతో మంది ఆశావాహులు ఉన్నారు. అయితే కష్టపడిన వారికి న్యాయం చేయాలనే అంశం ప్రాతిపదికగా ముందుగా మిమ్మల్ని ఎంపిక చేశాము. పార్టీ కోసం మీ పోరాటం, కష్టం, త్యాగం, పనితీరు, విధేయత, క్రమశిక్షణ ఆధారంగా ఈ ఎంపికలు జరిగాయి. సార్వత్రిక ఎన్నికల్లో సరైన వ్యక్తికి సరైన చోట టిక్కెట్ అనే విషయంలో అనుసరించిన విధానం మంచి ఫలితాన్ని ఇచ్చింది. స్వయంగా ప్రజల నుంచి మీ ఎమ్మెల్యేగా ఎవరిని కోరుకుంటున్నారు అని ఐవీఆర్ఎస్ ద్వారా తెలుసుకుని%ొ% ప్రజామోదం ఉన్నవారికే టిక్కెట్లు ఇచ్చాము. ప్రజలు ఆ విధానాన్ని స్వాగతించారు. అందుకే చరిత్రలో లేని విధంగా 93 శాతం స్ట్రైక్ రేట్ తో, 57 శాతం ఓట్ షేర్ తో కూటమికి పట్టం కట్టారు. నేడు నామినేటెడ్ పదవుల విషయంలో కూడా అదే సూత్రాన్ని అవలంబించాం. ముఖ్యంగా తీవ్ర ప్రతికూల పరిస్థితుల్లో పార్టీ కోసం పనిచేసిన వారికి పదవులు ఇచ్చాం. గత ప్రభుత్వ దాష్టీకాలను ఎదుర్కొని 5 ఏళ్లు ధైర్యంగా నిలబడిన వారికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాం. కేసులు, దాడులు, వేధింపులకు గురైన వారిని గుర్తుపెట్టుకుని గౌరవించాం. ఎన్ని సవాళ్లు వచ్చినా నిలబడి పోరాటం చేసిన వారికి, మహిళలు, యువతకు నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు కల్పించాం. బూత్ స్థాయి కార్యకర్తలకు రాష్ట్ర స్థాయి పదవులు ఇచ్చే ఏకైక పార్టీగా మన తెలుగుదేశం నిలుస్తుంది. చాలా మంది బూత్ ఇంచార్జులు, క్లస్టర్ ఇంచార్జులు, యూనిట్ ఇంచార్జులు, గ్రామ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులకు రాష్ట్ర స్థాయి పదవులు ఇచ్చాము. రానున్న రోజుల్లోనూ మరిన్ని పదవులు ఇస్తాము. గత 5 ఏళ్లు పార్టీ కార్యక్రమాల నిర్వహణలో, మెంబర్ షిప్ కార్యక్రమంలో, పార్టీ నిర్దేశించిన ఇతర లక్ష్యాలను చేరుకున్న వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చాం. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే ఎక్కడో మారుమూల గ్రామంలో ఉన్నవారికీ పదవి లభిస్తుందనేది నేటి ఈ పోస్టుల ద్వారా మరోసారి అందరికీ అర్థం అయ్యింది. మీకు పదవులు వచ్చాయి. మీతో పాటు ఇంకా చాలా మంది పార్టీ కోసం శ్రమించారు. పనిచేసిన వారికి న్యాయం చేసే క్రమంలో జరిగిన తొలి ఎంపికల్లో మీరు అవకాశం పొందారు. రానున్న రోజుల్లో ఇతరులకు కూడా తగిన విధంగా అవకాశాలు కల్పించి, గౌరవిస్తాం. ఇంకా చాలా మందికి ఆయా కార్పొరేషన్ ల డైరెక్టర్లుగా, ఇతర పదవులు ఇస్తాం" అని ముఖ్యమంత్రి అన్నారు. పదవులు వచ్చిన నాయకులు, యువత రెండేళ్ల పదవీ కాలాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకుని ప్రజల కోసం నిజాయితీగా, కష్టపడి పనిచేయడం ద్వారా రానున్న రోజుల్లో రాజకీయంగా మరింత ఎదగడానికి ఆస్కారం ఏర్పడుతుంది అని చంద్రబాబునాయుడు అన్నారు. ఎఫిషియంట్ గవర్నమెంట్%ొ% ఎఫెక్టివ్ గవర్నెన్స్ అనే మన నినాదాన్ని గుర్తుపెట్టుకుని ప్రజలతో మమేకమై పనిచేయాలని పదవులు పొందిన వారికి సీఎం సూచించారు. పదవులు వచ్చిన వారు ప్రజలతో మరింత సౌమ్యంగా, గౌరవంగా ఉండాలని%ొ% ఎక్కడా పదవీ అహంకారం, హడావుడి అనేది కనిపించకూడదని%ొ% అప్పుడే ప్రభుత్వంతో పాటు మీకూ మంచి పేరు వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించారు. శ్రీశైల ఆలయం , ఆలయ పరిసర ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నల్లమల అటవీ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం మంత్రులు ఆనం రామనారాయణ, కందుల దుర్గేశ్, జనార్దన్‌లతో కూడిన కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు సీఎం చెప్పారు. శ్రీశైలంలో మల్లన్న దర్శనం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఎంపీలు, ఎమ్మెల్యేల సలహాలు, సూచనలు తీసుకొని ఒక నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. అటవీ, దేవాదాయ శాఖ, జిల్లా కలెక్టర్‌లు చర్చించి ఒక మాస్టర్‌ప్లాన్ రూపొందిస్తారని చెప్పారు. నివేదిక ప్రకారం తిరుమల తరహాలో శ్రీశైలం అలయాన్ని అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. సున్నిపెంట ప్రాంతాన్ని కూడా నివాస యోగ్యంగా ఉండేలా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు.

" అభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశం పార్టీకి రెండు కళ్లు. అభివృద్ధి చేస్తే సంపద పెరుగుతుంది. అలా చేస్తే ఆదాయం పెరుగుతుంది. తద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేందుకు అవకాశం ఉంటుంది. గత ప్రభుత్వ విధనాల కారణంగా రాష్ట్రం వెంటిలేటర్‌పై ఉంది. రాష్ట్ర ప్రజలు ఇచ్చిన భరోసా, మాపై పెట్టకున్న నమ్మకంతో ఇప్పుడిప్పుడే వెంటిలేటర్ పైనుంచి బయపడ్డాం. ఈ రోజు కేంద్రంలో మనం అధికారంలో లేకపోయిఉంటే.. వాళ్లు కూడా సహకరించకపోతే శ్వాస తీసుకోలేని పరిస్థితి మనది. ఈ పరిస్థితికి ఎవరు కారణం. రాష్ట్రంలో అన్ని వనరులు ఉన్నాయి. రిజర్వాయర్లు నిండుకుండల్లా ఉన్నాయి. నదుల అనుసంధానం చేసి గోదావరి, పెన్నా, వంశధార వరకు కలపాలి. ఇదే విషయాన్ని చాలా సార్లు చెప్పాను. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని కూడా యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని భావిస్తున్నాం. పోలవరానికి గోదావరి నీటిని తీసుకొచ్చేందుకు అన్ని విధాలుగా ఆలోచనలు చేస్తున్నాం. ఇది జరిగితే గేమ్‌ఛేంజర్ అవుతుంది. తొందర్లోనే శుభవార్త చెబుతాను. రాయలసీమ రతనాల సీమ అవుతుంది" అని చంద్రబాబు అన్నారు. శ్రీశైల ఆలయం , ఆలయ పరిసర ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నల్లమల అటవీ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం మంత్రులు ఆనం రామనారాయణ, కందుల దుర్గేశ్, జనార్దన్‌లతో కూడిన కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు సీఎం చెప్పారు.

శ్రీశైలంలో మల్లన్న దర్శనం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఎంపీలు, ఎమ్మెల్యేల సలహాలు, సూచనలు తీసుకొని ఒక నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. అటవీ, దేవాదాయ శాఖ, జిల్లా కలెక్టర్‌లు చర్చించి ఒక మాస్టర్‌ప్లాన్ రూపొందిస్తారని చెప్పారు. నివేదిక ప్రకారం తిరుమల తరహాలో శ్రీశైలం అలయాన్ని అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. సున్నిపెంట ప్రాంతాన్ని కూడా నివాస యోగ్యంగా ఉండేలా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు.

" అభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశం పార్టీకి రెండు కళ్లు. అభివృద్ధి చేస్తే సంపద పెరుగుతుంది. అలా చేస్తే ఆదాయం పెరుగుతుంది. తద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేందుకు అవకాశం ఉంటుంది. గత ప్రభుత్వ విధనాల కారణంగా రాష్ట్రం వెంటిలేటర్‌పై ఉంది. రాష్ట్ర ప్రజలు ఇచ్చిన భరోసా, మాపై పెట్టకున్న నమ్మకంతో ఇప్పుడిప్పుడే వెంటిలేటర్ పైనుంచి బయపడ్డాం. ఈ రోజు కేంద్రంలో మనం అధికారంలో లేకపోయిఉంటే.. వాళ్లు కూడా సహకరించకపోతే శ్వాస తీసుకోలేని పరిస్థితి మనది. ఈ పరిస్థితికి ఎవరు కారణం. రాష్ట్రంలో అన్ని వనరులు ఉన్నాయి. రిజర్వాయర్లు నిండుకుండల్లా ఉన్నాయి. నదుల అనుసంధానం చేసి గోదావరి, పెన్నా, వంశధార వరకు కలపాలి. ఇదే విషయాన్ని చాలా సార్లు చెప్పాను. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని కూడా యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని భావిస్తున్నాం. పోలవరానికి గోదావరి నీటిని తీసుకొచ్చేందుకు అన్ని విధాలుగా ఆలోచనలు చేస్తున్నాం. ఇది జరిగితే గేమ్‌ఛేంజర్ అవుతుంది. తొందర్లోనే శుభవార్త చెబుతాను. రాయలసీమ రతనాల సీమ అవుతుంది" అని చంద్రబాబు అన్నారు.

# వడ్ల బోనస్ ఎగ్గొట్టేందుకే లేట్.. మిత్తీతో సహా కేంద్రమే ఇస్తోంది

ఏడాది పాలనపై కాంగ్రెస్ పార్టీ ప్రజా విజయోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించడంపై కేంద్ర మంత్రి మండిపడ్డారు. ఏం సాధించారని ప్రజా విజయోత్సవాలు చేసుకుంటున్నారు? అంటూ నిలదీశారు. నమ్మించి ఓట్లేయించుకుని మోసం చేసినందుకు ప్రజా వంచన ఉత్సవాలు చేసుకోం%రైతులను అరిగోసపెట్టి దోచుకోవడమేనా కాంగ్రెస్ పాలనంటే? ఇదేనారైతు ప్రభుత్వమని బండి ప్రశ్నించారు. ఈ ఖరీఫ్ సీజన్ లో 95 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండిస్తే%ొ% బహిరంగ మార్కెట్ అవసరాలకు 40 లక్షల వడ్లు పోతే, మిగిలిన 55 లక్షల మెట్రిక్ టన్నుల వడ్ల కొనుగోలుకు సంబంధించి పైసలన్నీ చెల్లించేందుకు కూడా కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. చివరకు వడ్ల కొనుగోలు కోసం రాష్ట్ర ప్రభుత్వం బయట నుండి అప్పు తీసుకుంటే%ొ% ఆ డబ్బులకు మిత్తీ కూడా కేంద్రమే వడ్డీ చెల్లిస్తోందని చెప్పారు. %రాష్ట్రంలోని ఆలయాలపై వరుస దాడులు జరుగుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బండి అన్నారు. మొన్ననే శంషాబాద్ హనుమాన్ ఆలయంలో నవగ్రహాలను ధ్వంసం చేశారన్నారు . ఆ ఘటన మరవక ముందే శంషాబాద్ లోనే మళ్లీ గుడిని సల్మాన్ అనేటోడు దాడి చేశారన్నారు. వరుస ఘటనలను చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆలయాలను ధ్వంసం చేసేందుకు ప్రత్యేక దళాలు ఏమైనా వచ్చాయా? అనే అనుమానం కలుగుతోందన్నారు.

# బాలా సాహెబ్,సావర్కార్‌లను అవమానించినవారితో ఉద్ధవ్ జత కట్టారు

కూరుకుపోయింది. దానికి విశ్వసనీయత లేదు' అని ఆయన అన్నారు. బిజెపి, ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నాయకత్వంలోని శివసేన, ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపితో కూడిన) మహాయుతికి ఎంవిఎ నుంచి సవాల్ ఎదురవుతోందని, ఎంవిఎ వాగ్దానాలు సిద్ధాంతాన్ని ఉల్లంఘిస్తున్నాయని, సంతుష్టి రాజకీయాలను ప్రోత్సహిస్తున్నాయని అమిత షా పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలోని రాష్ట్రాల్లో ఎన్నికల ముందు చేసిన వాగ్దానాల నుంచి ఆ పార్టీ వైదొలగిందని ఆయన ఆరోపించారు. 'వీర్ సావర్కార్ గురించి రెండు మంచి మాటలు మాట్లాడవలసిందిగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి విజ్ఞప్తి చేయగలరా అని ఉద్ధవ్ థాక్రేను అడగాలని అనుకుంటున్నా' అని అమిత్ షా చెప్పారు. కాంగ్రెస్ నాయకుడు ఎవరైనా బాలాసాహెబ్ థాక్రేను గౌరవిస్తూ కొన్ని మాటలు మాట్లాడగలరా అని కూడా ఆయన అడిగారు. 'అటువంటి పరస్పర విరుద్ధ వైఖరుల మధ్య ఒక కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనే కలతో వచ్చిన వారి గురించి మహారాష్ట్ర ప్రజలకు తెలియవస్తే మంచిదే' అని ఆయన అన్నారు. బిజెపి 'సంకల్ప పత్ర' మేనిఫోస్టో మహారాష్ట్ర ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తోందని అమిత్ షా చెప్పారు. (జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించిన) 370 అధికరణం రద్దు తరువాత జెకె ముఖ్యమంత్రి (ఒమర్ అబ్దుల్లా) డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంపై మొట్టమొదటి సారి ప్రమాణం స్వీకరించారని కూడా అమిత్ షా తెలియజేశారు. బిజెపి తీర్మానాలు శిలాక్షరాలు అని అమిత్ షా పేర్కొంటూ, 'కేంద్రంలో అయినా, రాష్ట్రంలో అయినా మా ప్రభుత్వం ఏర్పాటైనప్పుడు మా తీర్మానాలను నెరవేరుస్తాం' అని స్పష్టం చేశారు. ప్రతిపక్ష ఎంవిఎ ఎన్నికల వాగ్దానాలు సిద్ధాంతానికి అవమానకరం అని, బుజ్జగింపు రాజకీయాలను ప్రోత్సహిస్తాయని అమిత్ షా విమర్శించారు.

# పేదల తిరుపతి కురుమూర్తి స్వామి.. నెల రోజులపాటు ఉత్సవాలు

హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లాలోని చిన్నచింతకుంట మండలం అమ్మాపురం వెళ్తున్నారు. పేదల తిరుపతిగా పేరుంగాంచిన కురుమూర్తి జాతరకు హాజరవుతారు. కాగా, మహబూబ్ నగర్ జిల్లాలో కురుమూర్తి జాతర ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. ఈ జాతర దాదాపు నెల రోజులపాటు జరుగుతుంది. కురుమూర్తి జాతరలో "ఉద్దాలు"(ఉద్దాలోత్సవం) అనే ఉత్సవం వైభవంగా జరుపుతారు. తెలంగాణ తిరుపతి, పేదల తిరుపతిగా కురుమూర్తి జాతరకు పేరుంది. తెలంగాణ రాష్ట్రంలో కార్తీక మాసంలో ఏటా జరిగే జాతరల్లో 'కురుమూర్తి' జాతర ఒకటి. లక్షలాది సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం అమ్మాపూర్ సమీపంలో సప్తగిరుల మధ్య ఈ ఆలయం కొలువై ఉంది. దీపావళి సందర్భంగా (అక్టోబర్ 31న) కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరిగింది. నవంబర్ 2వ తేదీ నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. 2వ తేదీన ధ్వజారోహనం, అష్టోత్తర శతాభిషేకం, స్వామి కళ్యాణం, మయూర వాహన సేవ నిర్వహించారు. 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు పలు సేవలు జరిగాయి. ఇక 10వ తేదీన అవభృత మంగళనీరాజనం నిర్వహిస్తారు. సుమారు నెల రోజుల పాటు ఈ ఉత్సవాలు కొనసాగనున్నాయి. కురుమూర్తిలో కొలువైన వేంకటేశ్వరుడు.. కురుమూర్తి రాయుడిగా పూజలందుకుంటాడు. ఈ జాతరకు సంబంధించిన పలు ఆసక్తికరమైన విషయాలను చదివి తెలుసుకుందాం..

5న ప్రత్యేక పూజలతోపాటు హంసవాహన సేవ కార్యక్రమాలు

16న ఉదయం 8గంటల నుంచే పూజా కార్యక్రమాల తోపాటు శేషవాహన సేవ

17న ప్రత్యేక పూజలు, గజ వాహన సేవ

18న స్వామి వారికి స్వర్ణభరణములతో అలంకార ఉత్సవం, రాత్రికి అశ్వవాహన సేవ

19వ తేదీన ఉద్దాల ఉత్సవము, హనుమద్వాహన సేవ, గరరుడ వాహన సేవ

20న ఉదయం 8గంటల ఆవాహిత దేవతాపూజలు, హెూమాదులు, శ్రీపుష్పయాగము, శాత్తుమురై తదితర ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఉంటాయి.

21న ఉదయం 9గంటలకు అవబృదము శాత్తుమురై, మంగళ నీరాజనముతో ప్రత్యేక పూజలు.



29న ఉదయం 9.45గంటలకు స్వామి వారి అలంకారం

మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం అమ్మాపూర్ సమీపంలో సప్తగిరుల (శేషాద్రి,ఏకాద్రి, కోటాద్రి, ఘనాద్రి, భల్లూకాద్రి,పతగాద్రి,దేవతాద్రి) మధ్య కురుమూర్తి ఆలయం కొలువుదీరి ఉంది.

ప్రతి ఏడాది ఇక్కడ జాతర జరుగుతుంది. ఈ ఏడాది ఉత్సవాలు నవంబర్ 2వ తేదీ నుంచి ప్రారంభమయ్యాయి. నెలరోజుల పాటు జరుగుతాయి. ఆధ్యాత్మిక శోభతో కురుమూర్తిలో 7 గుట్టలు దర్శనమిస్తాయి. ఈ కార్తీకమాసంలో జాతర సందర్భంగా ఇక్కడ గట్టు కొనభాగాన వెలిగించే దీపం అత్యంత మహిమాన్వితంతో చూస్తారు. చుట్టుపక్కల గ్రామాల వరకు ఈ దీపం వెలుగు కనిపిస్తుంది.

ఉత్సవాల్లో ప్రధానఘట్టమైన స్వామివారి కళ్యాణోత్సవం. అలంకారోత్సవం నవంబర్ 6వ తేదీన నిర్వహిస్తారు. 8వ తేదీన ఉద్దాలోత్సవం ఉంటుంది. ఈ ఉద్దాలోత్సవం రోజున 4 నుంచి 5 లక్షల మంది వరకు భక్తులు తరలివస్తారని అంచనా. ఇందుకోసం భారీగా ఏర్పాట్లు చేశారు.

ఈ ఉద్దాల ఉత్సవంలో స్వామివారి పాదుకలను కొత్త చేటలో ఉంచి ఉద్దాల మండపం వద్దకు తీసుకువస్తారు. స్వామివారికి ఉద్దేశించిన పాదుకలను ఉద్దాలు అనడం ఆనవాయితీ. కురుమూర్తి ఆలయంతో ఎరుకల, మేదరి కులస్తులకు, దళితులకు విడదీయరాని అనుబంధం ఉంటుంది.

పల్లమర్రి గ్రామానికి చెందిన మేదర కులస్తులు ప్రత్యేక చాటను తయారు చేస్తారు. దీపావళి అమావాస్య రోజు చాట తయారీ ప్రారంభించి ఉత్సవం నాటికి పూర్తి చేసి దళితులకు భక్తి శ్రద్ధలతో అందజేస్తారు. వడ్డెమాన్ గ్రామంలో దళితుల సమక్షంలో ఆవు చర్మంతో స్వామి వారి పాదుకలను దళితులే తయారు చేస్తారు.

దీపావళి అమావాస్య రోజు నుంచి వారం రోజుల పాటు నియమ నిష్ఠలతో ఉపావాస దీక్షలతో ఉద్ధాలు తయారు చేస్తారు. ఉత్సవాల సమయానికి చేటలో పాదుకలు ఉంచి ఊరేగింపుగా కురుమూర్తి దేవస్థానానికి తీసుకెళ్తారు.

ఉద్దాల మండపంలో దళితులే అర్చకులుగా కొనసాగుతుంటారు. ఈ ఉద్దాల విషయంలో అనేక అభిప్రాయాలు ఉన్నాయి.

కురుమూర్తి స్వామి సన్నిధిలోని మరో ఆచారం ఉంది. అదే 'తలియకుండ' ఆచారం. ఇది మట్టికుండ అని కూడా అంటారు. అప్పంపల్లికి చెందిన కుమ్మరులు ప్రత్యేకంగా ఈ కుండని నియమ నిష్ఠలతో తయారుచేస్తారు. అనుకున్న సమయానికి 'తలియకుండ' ను ఆలయ లాంఛనాలతో ఉద్దాల మండపం వద్దకు చేరుస్తారు.

కురుమూర్తి అసలు పేరు 'కురుమతి' అని పండితులు పేర్కొంటున్నారు. కురు అనగా ' చేయుట ' అని, మతి అనగా 'తలుచుట 'అని అర్థం. అంటే ఏది కోరినా చేసి పెట్టే తలంపు ఈ క్షేత్రానికి ఉందని భావిస్తారు. మొత్తానికి కాల క్రమంలో కురుమతి%ొ% కురుమూర్తిగా మారిపోయిందని పండితులు చెబుతుంటారు. 1968లో కురుమూర్తి ఆలయం దేవాదాయ శాఖలో విలీనమైంది. ఫలితంగా 1976 నుంచి ఆభరణాలను ఆత్మకూరు బ్యాంకులోని ప్రత్యేక లాకర్‌లో భద్రపరుస్తున్నారు. ఉత్సవాల సందర్భంగా నేటికి ముక్కెర వంశస్థులు విచ్చేసి ఆభరణాల అలంకరణోత్సవంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు.

కురుమూర్తి స్వామి మహిమలు గురించి అనేక కథనాలు జనుల నోళ్లల్లో వినబడుతుంటాయి. వివిధ నమ్మకాలను భక్తులు పాటిస్తుంటారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారిని హంస వాహనంపై ఊరేగిస్తారు. కురుమూర్తి జాతర ఉత్సవాలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు కర్నాటక, మహారాష్ట్ర నుంచి లక్షలాదిగా భక్తులు తరలివస్తారు. భక్తుల సౌకర్యం కోసం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. హైదరాబాద్ నుంచి ఆర్టీసీ బస్సులు కూడా అందుబాటులో ఉన్నాయి. ఈ మేరకు తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఎంజీబీఎస్ నుంచి ఆరాంఘర్, మహబూబ్‌నగర్ మీదుగా జాతరకు బస్సులు నడుపుతున్నారు. ఈ స్పెషల్ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్‌ను కల్పిస్తున్నారు. టికెట్ల బుకింగ్ కోసం %ట్రీజూ:ి//స్త్రంతీఎఎబం.అఅ% వెబ్ సైట్‌ను సంప్రదించవచ్చు.

# ప్రభుత్వ వైఫల్యాలపై వారోత్సవాలు నిర్వహిస్తాం: కేటీఆర్

వర్గాలకు విద్య, వృత్తి లాంటి అన్ని అవకాశాల్లో ఆసరాగా నిలిచిందని అన్నారు. పథకాలన్నింటికీ పాతర వేసిన పాపాత్ములు కాంగ్రెస్ నాయకులు అని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు తర్వాత బీసీల కోసం బీసీ బంధు ప్రవేశపెట్టింది.. కానీ రేవంత్ రెడ్డి రాగానే బీసీ బంధు, రైతుబంధు, దళిత బంధు ఇలా అన్ని బంద్ అయినయని అన్నారు. కులగణన కచ్చితంగా చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. కులగణన పూర్తయిన తర్వాతనే, 42% రిజర్వేషన్ ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రధాన ప్రతిపక్షంగా బహుజన వర్గాల తరఫున ప్రభుత్వం ముందు ఉంచుతున్నామని అన్నారు.

ఆరు నెలల్లో స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పి ఏడాది దాటిన అమలు చేయలేదని కేటీఆర్ అన్నారు. 42శాతం రిజర్వేషన్లు అమలు అయినంకనే ఎన్నికలు పెట్టాలని ఇంటికి వచ్చే ప్రభుత్వాధికారులను, కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను ప్రజలు నిలదీయాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రజలకు ఉందని తెలిపారు. సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వం, ప్రభుత్వాధికారులపై ఉన్నదని అన్నారు. రేవంత్ రెడ్డి బీసీల కోసం ఇచ్చిన హామీలపైన, ఇచ్చిన ఆరు గ్యారెంటీ అమలు పైన ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ బృందం తమిళనాడులో పర్యటించి అక్కడ బీసీలకు అమలువుతున్న రిజర్వేషన్లను అధ్యయనం చేసిందని కేటీఆర్ తెలిపారు. చిత్తశుద్ధి ఉంటే తమిళనాడు మాదిరి తెలంగాణలో కూడా చేయవచ్చు అని పార్టీ బృందం చెప్పిందని పేర్కొన్నారు. మూడు లక్షల రూపాయల ఆదాయమున్న ప్రతి బీసీ కుటుంబానికి పూర్తి ఫీజు రీయంబర్స్‌మెంట్ ఎక్కడ పోయిందని ప్రశ్నించారు. ప్రతి మండలంలో ఒక గురుకులం అన్నారు. ఎక్కడికి పోయిందని నిలదీశారు. ప్రతి జిల్లా కేంద్రంలో బీసీ గురుకుల డిగ్రీ కాలేజ్ అన్నారని.. బీసీలకు 10 లక్షల వడ్డీ లేని రుణమిస్తా అని చెప్పారని.. ఒక్క బీసీ బిడ్డకు అయినా రుణం ఇచ్చారా అని ప్రశ్నించారు. ఐదేళ్లలో బీసీల సంక్షేమ కోసం సంవత్సరానికి 20 వేల కోట్ల చొప్పున ఐదు సంవత్సరాలలో లక్ష కోట్లు ఖర్చుపెడతామని చెప్పారని అన్నారు. కేవలం 8 వేల కోట్ల రూపాయలు మాత్రమే బడ్జెట్‌లో కేటాయించారని.. అందులో ఎంత ఖర్చు పెడతారో ఎవరికీ తెలియదని చెప్పారు. బీసీల కోసం లక్ష కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం ప్రారంభించనందుకు రేవంత్ రెడ్డి బీసీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కాంట్రాక్టులో 42 శాతం బీసీలకు ఇస్తామని చెప్పి మాట తప్పినందుకు రేవంత్ రెడ్డి బీసీలకు క్షమాపణ చెప్పాలన్నారు.

సర్పంచ్ లకు పెండింగ్ లో ఉన్న బకాయిలు వెంటనే చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. బీసీ వెల్ఫేర్ శాఖతోపాటు ఎంబీసీలకు మరొక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తానని అన్నారని తెలిపారు. ఉన్న మంత్రులనే నింపుకోలేని అసమర్థుడు రేవంత్ రెడ్డి%ొ% కొత్త మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తా అంటే ఎవరు నమ్ముతారని ప్రశ్నించారు. రాష్ట్రానికి అవసరం ఉన్న 18 మందిని నింపుకోలేని చేతకానివాడు రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. అన్ని జిల్లా కేంద్రాల్లో 50 కోట్లతో బీసీ కన్వెన్షన్ హాల్ ఏర్పాటు చేస్తానని అన్నారని, ఒక్కదానికైనా కనీసం పని మొదలైందా అని ప్రశ్నించారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ పేరిట బీసీ ఐక్యత భవనాలు ఏర్పాటు చేస్తామన్నారని.. అది ఏమైందని నిలదీశారు. చేతివృత్తుల వారికి 50 ఏళ్లకే పెన్షన్లు ఇచ్చి.. అందరికీ 4000 ఇస్తా అన్నావ్%ొ% కొత్త పెన్షన్లు వదిలేసి ఉన్న పెన్షన్లు కూడా సరిగా ఇస్తలేరు. వాళ్లందరికీ క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ తరఫున డిమాండ్ చేశారు. ముదిరాజ్‌లను బీసీ–డీ నుంచి బీసీ–ఏ కి మారుస్తానన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. 100 రోజుల్లో గొల్ల కురుమలకు రెండో విడత గొర్రెల పంపిణీ అని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. ముదిరాజులకు, గొల్ల కురుమలకు రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గౌడన్నలకు 5 ఎకరాలు భూమి ఈత వనాల కోసం ఇస్తామన్నారు.. ఏమైందన్నారు. పద్మశాలీలకు మెగా పవర్ లూమ్ ఇస్తా అన్నావ్.. నేతన్నలను ఆత్మహత్యల పాలు చేస్తున్నవని మండిపడ్డారు. బీసీ డిక్లరేషన్ పేరిట బలహీన వర్గాలకు బలమైన వెన్నుపోటు పొడిచింది కాంగ్రెస్ ప్రభుత్వం అని కేటీఆర్ అన్నారు. బీసీలకు సబ్ ప్లాన్ ఇస్తామని చెప్పినవ్. ఇప్పటి దాకా ఆ అంశం ఏమైందని ప్రశ్నించారు. బీసీలను మోసం చేసేందుకు మాత్రమే బీసీ డిక్లరేషన్ వాడుకున్న రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని బీసీలకు క్షమాపణ చెప్పాలని అన్నారు. దళిత బంధు నిధులు ఇవ్వాలని అడిగితే మా ఎమ్మెల్యేల పైన దాడులు చేస్తున్నారని అన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఆర్థిక భరోసా కార్యక్రమం వెంటనే ప్రారంభించాలని తెలిపారు. డిక్లరేషన్లన్నీ పాములై రేవంత్ మెడలో పడతాయిముఖ్యమంత్రి హెూదాలో రేవంత్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని కేటీఆర్ అన్నారు. ధాన్యానికి రూ. 500 బోనస్ ఇస్తానని చెప్పి మాట తప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్దాల ముఖ్యమంత్రిని తెలంగాణ రాష్ట్ర సమితి తరపున అడుగుతూనే ఉంటామని.. నిలదీస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన డిక్లరేషన్లన్నింటిపైనా ప్రశ్నిస్తూనే ఉంటామని తెలిపారు. డిక్లరేషన్లన్నీ పాములై రేవంత్ మెడలో పడతాయని పేర్కొన్నారు. అన్ని డిక్లరేషన్లు అమలయ్యేదాకా రేవంత్ ను వదిలిపెట్టమని హెచ్చరించారు. మేము చేసిన పనులు మీరు చేసినట్టు చెప్పుకుంటే ప్రజలు కాంగ్రెస్ నాయకుల బట్టలు ఊడదీసి కొడతారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై కూడా మేము వైఫల్యాల వారోత్సవాలను నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

## మూసీలో పారాల్సింది మురికి నీరు కాదు తాగే నీరు:ఈటల



%మూసీ ప్రక్షాళనకు బిజెపి వ్యతిరేకం కాదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కానీ మూసీలో పారాల్సింది మురికి నీరు కాదు, తాగే నీరు పారాలని తాము కోరుకుంటున్నామని తెలిపారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని భావన కాలనీలో ఆదివారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసీ ప్రక్షాళనను తాము ఎప్పుడూ వ్యతిరేకించలేదని అన్నారు. ఇల్లు కూలగొట్టి పెద్దలకు, కార్పొరేట్ కంపెనీలకు ఆ భూములు కట్టబెట్టే ఆలోచనను మేము వ్యతిరేకిస్తున్నామని అన్నారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి హెూదాని మరిచి ప్రజల మీద దాడి చేసే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి విషయాల్లో ప్రజల తరపున తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రజలను ఏమన్నా ఫర్వాలేదనుకుంటే పొరపాటని చెబుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కొడితే ఏమైపోయారో చూశారని అన్నారు. వీళ్ళని కొట్టే రోజులు కూడా ఎక్కువ దూరంలో లేదన్నారు. ఇంకా నాలుగు సంవత్సరాలు పాలన చేసే అవకాశం ఉంది, ప్రజల కోసం మంచి చేసే ప్రయత్నం చేయాలని అన్నారు. దేశ సమగ్రత, అభివృద్ధి, ఆత్మగౌరవం ప్రపంచ చిత్రపటం మీద నిలవాలంటే ప్రధాని మోడీకి మరింత బలం చేకూర్చాలన్న సంకల్పం దేశవ్యాప్తంగా చూస్తున్నామని తెలిపారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో మనకి పడ్డ ఓట్లలో 50 శాతం సభ్యత్వ నమోదు చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందుకు అందరూ కృషి చేయాలని కోరారు.

## గ్రూప్ 3 హాల్ టికెట్లు విడుదల

%రాష్ట్రంలో ఈ నెల 17, 18 తేదీలలో జరుగనున్న గ్రూప్ 3 పరీక్షల హాల్ టికెట్లను టిజిపిఎస్‌సి విడుదల చేసింది. రెండు సెషన్లలో ఈ పరీక్ష నిర్వహించనుండగా.. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్ –1, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్ –2 నిర్వహించనున్నారు. ఈ పరీక్ష మొదటి సెషన్‌కు ఉదయం 8.30 గంటల నుంచి, రెండో సెషన్‌కు మధ్యాహ్నం 1.30 గంటలలోపు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారు. ఉదయం సెషన్‌లో 9.30 గంటలకు, మధ్యాహ్నం సెషన్‌లో 2.30 గంటలకు గేట్లు మూసివేస్తారు.. ఆ తర్వాత అభ్యర్థులు పరీక్షా కంద్రాల్లో ఎట్టిపరిస్థితుల్లో అనుమతించరు. అభ్యర్థులు టిజిపిఎస్‌సి వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న హాల్ టికెట్ కాపీని భద్రంగా పెట్టుకోవాలని, తొలిరోజు పేపర్– 1 పరీక్షకు హాజరైన హాల్ టికెట్‌ను మిగతా పరీక్షలకు ఉపయోగించాలని కమిషన్ స్పష్టం చేసింది. ప్రశ్నపత్రాలు, హాల్ టికెట్లను నియామక ప్రక్రియ ముగిసేవరకు భద్రంగా పెట్టుకోవాలని సూచించింది. రాష్ట్రంలో దాదాపు 1380 గ్రూప్–3 పోస్టులకు 5.36 లక్షల మందికి పైగా దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే. గ్రూప్– 3 పరీక్షల్లో మొత్తం మూడు పేపర్లకు పరీక్షలు నిర్వహిస్తారు. ప్రతి పేపర్‌కు 150 మార్కులు ఉంటాయి. ఈ మూడు పేపర్లకు కలిపి 450 మార్కులు ఉంటాయి.

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
సోమవారం 11 నవంబర్ 2024

## నేడు ప్రజావాణి రద్దు

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 10 : కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం జిల్లాలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే నేపథ్యంలో సోమవారం నిర్వహిం చే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. సమగ్ర సర్వేలో ప్రజలు అధికారులకు పూర్తి సమాచారం అందించి సహకరించాలని కోరారు. ప్రజావాణి రద్దు చేయడంతో ప్రజలెవరూ సోమవారం కలెక్టర్ కార్యాలయానికి రాకూడదని, సర్వేలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నేటి నుండి జోనల్ క్రీడలు ప్రారంభం



ముధోల్ ( మన వెలుగు) నవంబర్ 10 : ముధోల్ నియోజకవర్గ కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల పదవ జోనల్ స్థాయి క్రీడ పోటీలను నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన్నట్లు క్ జోనల్ స్పోర్ట్స్ కో ఆర్డినేటర్, సత్యనారాయ ణ, ప్రిన్సిపాల్ నరసింహ రేడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ నిరంజన్ లు తెలిపారు. ఆదివారం ముధోల్ రెసిడెన్షియల్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించే పదవ జోనల్ క్రీడల ఏర్పాట్ల గురించి నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. సోమవారం నుంచి 14వరకు ముధోల్ సాంఘిక సంక్షే మ గురుకుల పాఠశాల, కళాశాల క్రీడా మైదా నంలో పదవ జోనల్ స్థాయి బాలుర విభాగంలో అండర్-14, 17, 19 స్థాయిల్లో వాలీబాల్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, చెస్ క్యారం, వాల్ బ్యాట్ మెంటల్,హ్యాండ్ బాల్, టెన్నికైట్స్, అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదిలాబాద్, నిర్మల్,కామారేడ్డి,నిజామాబాద్, జగిత్యాల, జిల్లాల్లోని 12 సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలల నుంచి సుమారు పాఠశాల నుంచి 85 మంది విద్యార్థుల చొప్పున మొత్తం 1020 మంది క్రీడాకా రులు,300మంది సిబ్బంది 05మంది పీడీలు, 18మంది పీఈటీలు పాల్గొంటారని అన్నారు. క్రీడల నిర్వహణకు 17 కమిటీలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ క్రీడల ప్రారంభోత్సవానికి ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ తో పాటు, ఎమ్మెల్సీ, తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు.

## సమగ్ర సర్వేలను

## పరిశీలించిన జిల్లా కలెక్టర్



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 10 :** ఇలాంటి తప్పిదాలకు తావు లేకుండా సర్వే నిర్వహించా లని కలెక్టర్ కోరారు. ఇంటింటా కుటుంబ సర్వే నిర్వహించి సమాచారాన్ని అందించాలని అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించడం జరిగింది. నిర్మల్ పట్టణంలోని వెంకటాద్రి పేటలో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించిన అభిలాష అభినవ్ ఎలాంటి తప్పులు లేకుండా సర్వేను నమోదు చేయాలని ఎన్యుమారేటర్లను ఆదేశించారు అందరు కూడా ఈ సర్వేను సహకరించాలని కోరారు

## సమగ్ర కుటుంబ సర్వే బహిష్కరణ



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 10 :** దిల్వాపూర్ మండలంలోని నిర్మిస్తున్న ఇతనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని వెంటనే ఆపేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మీరు నిర్వహిస్తున్న సమగ్ర సర్వేను బహిష్కరించారు మండలానికి చెందిన సంబంధర్ పల్లి గ్రామస్తులు బహిష్కరించారు రాష్ట్ర ప్రభుత్వం ఇథనల్ ఫ్యాక్టరీని ఆపివేయాలని డిమాండ్ చేశారు అప్పటివరకు కుటుంబ సమగ్ర సర్వేను బహిష్కరిస్తామని తెలియజేయడం జరిగింది. ఈథనల్ ఫ్యాక్టరీని ఆపివేస్తే కుటుంబ సమగ్ర సర్వేకు సహకారం అందిస్తామని గ్రామస్తులు తెలియజేయడం జరిగింది. సంబంధర్ పల్లి గ్రామస్తులు ఇతను ఫ్యాక్టరీని ఆపే వరకు సమగ్ర సర్వేకు అంగీకరించమని పంచాయతీ సెక్రెటరీ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది



## పాఠశాల నుండి విద్యార్థులు

## పరార్ పట్టుకున్న పోలీసులు

నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 10 : నర్సాపూర్ మండలంలోని ఆశ్రమ పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు ఆదివారం ఇంటికి వెళ్లడానికి పాఠశాల నుండి వెళ్లారు. బస్టాండ్ వద్ద తిరుగుతుండగా అక్కడ ఉన్న గ్రామస్తులు వారిని గ్రహించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగింది. వెంటనే 100కు డయల్ చేసి అక్కడికి చౌహాన్ కృష్ణ చేరుకొని వివరాలను తెలుసుకొని వారిని పాఠశాలలో అప్పగించడం జరిగింది చెప్పడం జరిగింది. ఎస్సై హనుమాన్లు ఆశ్రమ పాఠశాల విద్యార్థులను జాగ్రత్తగా చూసుకోవాలని ఆదేశించారు

## బాసర పుణ్య స్నానం కోసం పోటెత్తిన భక్తులు



**నిర్మల్ ప్రతినిది(మన వెలుగు) నవంబర్ 10 :** కార్తీక మాసం ఆదివారం రావడంతో బాసరలో పోటెత్తిన భక్తజనులు. కార్తీక మాసం ఆదివారం రావడంతో గోదావరి నదిలో పుణ్య స్థానాలు చేసి దీపాలను వదలడానికి తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ అలాగే మహారాష్ట్ర నుండి కొన్ని వేల మంది భక్తులు తరలివచ్చారు. గోదావరి నదిలో పుణ్య స్థానాలు చేసి దీపాలు వదిలి బాసర సరస్వతి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు

## ఖానాపూర్ లో రైతు నాగలి విగ్రహ ఆవిష్కరణ



నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 10 : ఖానాపూర్ లో రైతు నాగలి విగ్రహావిష్కరణ చేయడం జరిగింది. పట్టణంలోని మున్నూరు కాపు సంఘం భవనం ముందు రైతు నాగలి విగ్రహాన్ని ఆవిష్కరించారు మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో రైతు నాగలి విగ్రహాన్ని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండ విట్టల్, మాజీ మంత్రి జోగు రామన్న, ఎమ్మెల్యే వెడ్మా భోజ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు మరియు కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యువకుడిప్రాణం ఖరీదు 4 లక్షలు...?








## డాక్టర్ నిర్లక్ష్యంతోనే జెలెంధర్ మృతి

## ఆస్పత్రి ఎదుట గ్రామస్థులు ఆందోళన

**మెట్ పల్లి ( మన వెలుగు ) నవంబర్ 10 :** జగిత్యాల జిల్లా బీమారం మండలంలోని కమ్మర్ పేట గ్రామానికి జవ్వాజి జెలెందర్ ( 30 ) జ్వరం రావడంతో శనివారం ఉదయం మెట్ పల్లి పట్టణంలోని శ్రీ గణేష్ మల్టి స్పెషాలిటీ అపత్రిలో చేరాడు.కాగా సాయంత్రం పరిస్థితివిషమంగా ఉందని బంధువులతో మోసపూరిత మాటలు చెప్పి అంబులెన్స్ పిలిపించి బలవంతంగా ప్రభుత్వ ఆస్పత్రికి రిఫర్ చేశారు. కాగా ఆస్పత్రిలోని డ్యూటీ డాక్టర్ అంబులెన్స్ లోనే పరీక్షించి జెలెందర్ అప్పటికే మృతి చెంది ఉన్నాడని తెలపడంతో బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మృతదేహంతో శ్రీ గణేష్ మల్టిస్పెషలిటి ఆస్పత్రి ఎదుట శనివారం రాత్రి ఆదివారం వరకు బంధువులు, గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. దీనితో ఆస్పత్రి యాజమాన్యం మృతుడి బంధువులతో, గ్రామస్తులతో చర్చలు జరిపి రూ. 4 లక్షలు మృతుడి కుటుంబ సభ్యులకు ఇచ్చేందుకు ఒప్పందం కుదిరినట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. మృతుడికి భార్య హారిక, ఇద్దరు కూతుర్లు వైష్ణవి ( 5 ), భవ్యశ్రీ (1.5) ఉన్నారు.

## పొరపాట్లు లేకుండా సర్వే చేయాలి



ముధోల్ ( మన వెలుగు ) నవంబర్ 10 : బాసర మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ఇంటింటికి సర్వేలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలని ఎంపీడీవో అశోక్ కుమార్ అన్నారు ఎన్యు బారేకట్లు తమకు కేటాయించిన ఇండ్లను సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు ఆయన తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ సీనియర్ నాయకులు సంజువ్ దేశముక్ తదితరులను ఉన్నారు.

## భార్యాభర్తల మధ్య గొడవ మనస్థాపంతో

## భర్త ఆత్మహత్య

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 10 :**



ఒంటరితనంతో మద్యానికి బానిసై మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన నిర్మల్ జిల్లా దిలాల్వార్ మండలం బన్సపల్లిలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై సందీప్ తెలిపాన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన జయరాజ్ తన భార్య సప్న మధ్య తరచూ గొడవలు జరిగేవి దీంతో స్వప్న పుట్టింటికి వెళ్ళిపోయింది మనస్థాపం చెంది ఒంటరితనం భరించలేక జయరాజ్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 10 :** మానసికంగా కృషించిపోయి ఒక వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన పెంబి మండలంలోని పెద్దపల్లి గ్రామంలో జరిగింది. ఆ విషయం గ్రామానికి చెందిన వినోద్ చిన్నప్పటి నుంచి మానసికంగా సరిగా లేక చిన్నచిన్న పనులు చేసుకుంటూ జీవించేవాడు ఈ నెల 8వ వినోద్ వ్యవసాయం పొలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడూ కుటుంబ సభ్యులు ఆయనను నిర్మల ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం వినోద్ మృతి చెందాడు.

మన ఆరోగ్యం బాగుండాలంటే రోజూ తినే ఆహారంలో ఎన్నో రకాల పోషకాలు ఉండాల్సిందే. ఆహారంలోని కార్బోహైడ్రేట్లు, కొవ్వులు శక్తినిచ్చినా.. మన శరీరంలోని అన్ని అవయవాలు సరిగా పనిచేయాలంటే విటమిన్లు, ప్రొటీన్లు, అమైనో ఆమ్లాల వంటి పోషకాలు కూడా అందాలి. వీటితోపాటు కొన్ని ఖనిజ లవణాలూ శరీరానికి అత్యవసరం. వాటిలోనూ స్థూల పోషకాలు, సూక్ష్మ పోషకాలు లేదా ట్రేస్ మినరల్స్ అని రెండు రకాలు. కాల్షియం, సోడియం, పొటాషియం, క్లోరిన్ (క్లోరైడ్), మెగ్నీషియం, ఫాస్పేట్ లు స్థూల పోషకాలు. శరీరంలో ఎముకలు, కండరాలు, గుండె, మెదడుల పనితీరు స్థూల పోషకాలపై ఆధారపడి ఉంటుంది. ఇక క్రోమియం, కాపర్, ఫ్లోరైడ్, అయోడిన్, ఐరన్, మాంగనీస్, మాలిబ్డినమ్, సెలీనియం, జింక్ లు సూక్ష్మ పోషకాలు లేదా ట్రేస్ మినరల్స్. ఇందులో క్రోమియం రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు సాధారణంగా ఉండేందుకు తోడ్పడుతుంది. మిగతా ట్రేస్ మినరల్స్ అన్నీ శరీరంలో హార్మోన్లు, ఎంజైముల తయారీకి అవసరం. మరి ఈ ఖనిజ లవణాలు ఏమిటి, వేటి నుంచి అవి లభిస్తాయి, లోపిస్తే వచ్చే సమస్యలేమిటి, ఎలాంటి జాగ్రత్తలు చేపట్టాలో తెలుసుకుందాం.. రోజూ అందాల్సిందే.. ఖనిజ లవణాలన్నీ తక్కువ స్థాయిలోనే అయినా శరీరానికి అత్యంత అవసరం.

# ఈ ఖనిజాలు అందితే ఆరోగ్యం సూపర్..



అంతేకాదు ఇవి రోజూ శరీరానికి అందాల్సిందే. లేకపోతే మనకు ఎన్నో రకాల అనారోగ్యాలు, వ్యాధులు కలుగుతాయి. సాధారణంగా ఈ ఖనిజ లవణాలన్నీ మనం తీసుకునే ఆహారం ద్వారానే లభిస్తాయి. పోషకాహారం తీసుకునేవారిలో ఖనిజ లవణాల లోపం ఏర్పడే అవకాశం తక్కువ. కాల్షియం, అయోడిన్, ఐరన్ ల లోపం మాత్రం ఎక్కువగా కనిపిస్తుంటుంది. అంతేగాకుండా ఎప్పుడూ ఒకే రకమైన ఆహారం తీసుకోవడం లేదా కొన్ని రకాల ఆహారానికి పూర్తిగా దూరంగా ఉండడం వల్ల కూడా ఖనిజ లవణాల లోపం ఏర్పడుతుంది. ఉదాహరణకు గుడ్లు, పాల పదార్థాలు, శాకాహారం మాత్రమే తీసుకునే వారిలో ఐరన్ లోపిస్తుంది. ఇక శిశువులకు ఖనిజ లవణాల అవసరం ఎక్కువ. ఎందుకంటే వారిలో పెరుగుదల వేగం ఎక్కువగా ఉంటుంది. ఖనిజ లవణాలేవైనా ఒక పరిమిత స్థాయికి మించి సప్లిమెంట్ల రూపంలో తీసుకుంటే అవి శరీరానికి విషంగా పరిణమించే ప్రమాదం ఉంటుంది. అందువల్ల వీటి లోపం ఏర్పడినవారు తప్పనిసరిగా వైద్యుల పర్యవేక్షణలో, వారు సూచించిన మోతాదుల్లోనే వినియోగించాలి.

స్థూల ఖనిజాలు

ప్రాణాధారం .. ఖనిజ లవణాలు శరీరానికి ప్రాణాధారం. ఇవి కణాల లోపలి నుంచి శరీరం మొత్తం మీద వివిధ ద్రవ పదార్థాల స్థితిని కాపాడుతాయి. ఈ ఖనిజ లవణాలతో తయారయే ఎలక్ట్రోలైట్లు నాడులు, కండరాల పనితీరును నియంత్రిస్తాయి. శరీరంలో ఆమ్లయుత-క్షారయుత పరిస్థితిని సమతుల్యం చేస్తాయి. ఒకవేళ ఖనిజ లవణాల లోపం ఏర్పడితే ఎలక్ట్రోలైట్లు తగ్గిపోయి.. శరీరంలో నీటి శాతం పడిపోతుంది. కండరాలు, నాడుల పనితీరు దెబ్బతింటుంది. ఇది చివరికి మరణానికి కూడా దారితీసే అవకాశం ఉంటుంది. ఈ ఖనిజ లవణాల లోపాన్ని రక్త, మూత్ర పరీక్షల ద్వారా గుర్తించవచ్చు. ఎముకలు, కండరాలకు కాల్షియం.. శరీరంలో ఎముకలు, దంతాలు ఏర్పడడానికి, ఎముకలు బలహీనం కాకుండా ఉండడానికి, విరిగిన ఎముకలు అతుక్కోవడానికి ఇది తోడ్పడుతుంది. గాయాలైనప్పుడు రక్తం గడ్డకట్టడానికి, కండరాల పనితీరు సరిగా ఉండడానికి కాల్షియం, గుండె సరిగా కొట్టుకోవడానికి, శరీరంలో చాలా రకాల ఎంజైములు సరిగా పనిచేయడానికి కూడా కాల్షియం అత్యవసరం. శరీరానికి తగిన మోతాదులో కాల్షియం అందకపోతే రక్తంలో కాల్షియం లోపిస్తుంది. దాంతో శరీరం ఎముకల నుంచి కాల్షియంను రక్తంలోకి తరలిస్తుంది. దీనినే 'హైపోకాల్సిమియా' అంటారు. దీంతో ఎముకలు బలహీన పడి 'ఆస్టియోపోరోసిస్' సమస్య తలెత్తుతుంది. చిన్నపాటి దెబ్బలు, ప్రమాదాలకే విరిగిపోతాయి. మనిషి శరీర బరువులో 1.5 నుంచి 2 శాతం దాకా కాల్షియం ఉంటుంది. కాల్షియం ఎక్కువగా పాలు, పాల పదార్థాలు, మాంసం, గుడ్లు వంటి పదార్థాల్లో లభిస్తుంది. సాధారణ వ్యక్తులకు రోజుకు 1,000 మిల్లీగ్రాములు, 50 ఏళ్లు పైబడిన వారికి 1,200 మిల్లీగ్రాముల కాల్షియం అవసరం. ఇది రోజుకు 2,500 మిల్లీగ్రాములకు మించి తీసుకుంటే శరీరానికి విషపూరితంగా మారుతుంది. శరీరంలో కాల్షియం స్థాయి ఎక్కువైతే 'హైపర్ కాల్సిమియా' సమస్య తలెత్తుతుంది.

దానివల్ల అజీర్తి, విపరీతమైన దాహం, కడుపునొప్పి, ఆకలి మందగించడం, మూత్రం ఎక్కువగా రావడం, గందరగోళపడడం వంటి మానసిక సమస్యలు తలెత్తుతాయి. చివరికి కోమాలోకి వెళ్లి మరణం కూడా సంభవించే అవకాశం ఉంటుంది. కణాలకు, శరీర సమతుల్యతకు సోడియం .. నాడులు, కండరాలు సరిగా పనిచేయడానికి, శరీరంలో ద్రవాల సమతుల్యతకు సోడియం అత్యవసరం. రక్తంలోను, కణాల చుట్టూ ఉండే ద్రవం (ఫ్లూయిడ్)లోను సోడియం ఉంటుంది. ఇది గ్లూకోజ్, నీరు, అమైనో ఆమ్లాల రవాణాలో తోడ్పడుతుంది. సాధారణంగా సోడియం లోపం ఏర్పడడం అరుదు. శరీరం నుంచి ద్రవాలు విపరీతంగా వెళ్లిపోయే డీహైడ్రేషన్ (అతి మూత్రం, వాంతులు, విరేచనాలు, విపరీతంగా చెమట పట్టడం వంటివి), కిడ్నీలు దెబ్బతినడం, శరీరంపై తీవ్రంగా కాలిన గాయాలు కావడం వంటి పరిస్థితుల్లో శరీరంలో సోడియం లోపం ఏర్పడుతుంది. దీనివల్ల కండరాల వణుకు, బిగుసుకుపోవడం, గందరగోళం, స్పృహ తప్పిపోవడం వంటి ప్రమాదాలు ఏర్పడుతాయి. ఈ పరిస్థితి మరీ తీవ్రమైతే కోమాలోకి వెళ్లిపోతారు, మరణం కూడా సంభవించవచ్చు. ఎలక్ట్రోలైట్లు ఎక్కువగా ఉండే ద్రవాలను తీసుకోవడం ద్వారా, సోడియం ద్రవాన్ని నరాల ద్వారా ఎక్కించడం ద్వారా లోపాన్ని అధిగమించవచ్చు. అయితే సోడియం ఎక్కువగా తీసుకోవడం వల్ల చాలా సమస్యలు తలెత్తుతాయి. రక్తంలో ద్రవాల శాతం పెరిగి రక్తపోటుకు దారితీస్తుంది. గుండెపోటు, కడుపులో కేన్సర్, కిడ్నీ వ్యాధులు, కాలేయ సమస్యలు తలెత్తుతాయి. సోడియం ఖనిజానికి ప్రధానమైన వనరు ఉప్పు. మాంసం, వెన్న, ఆలివ్, మొక్కజొన్న, బంగాళదుంపల్లో కూడా ఇది లభిస్తుంది. సాధారణ వ్యక్తులకు రోజుకు 1,000 మిల్లీగ్రాముల సోడియం అవసరం. దీనిని రోజుకు 2,400 మిల్లీగ్రాములకు మించి తీసుకుంటే శరీరానికి విషపూరితంగా మారుతుంది. ప్రస్తుతం మారిన ఆహార అలవాట్ల కారణంగా శరీరానికి అందే సోడియం శాతం చాలా ఎక్కువగా ఉంటోంది. ముఖ్యంగా రెస్టారెంట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలోని ఆహార పదార్థాలు, బేకరీల్లోని జంక్ ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్, ఇంట్లోనూ ఉప్పు అధికంగా వినియోగించడం వంటివాటి వల్ల అధికంగా సోడియం అందుతోంది. ఇది ఎన్నో సమస్యలకు దారితీస్తుంది. మెదడు, కండరాల ఆరోగ్యానికి పొటాషియం శరీరారానికి అత్యంత అవసరమైన పోషకాల్లో పొటాషియం ప్రధానమైనది. ముఖ్యంగా నాడులు, కండరాలు సక్రమంగా పనిచేయాలంటే శరీరానికి తగిన మోతాదులో పొటాషియం అందాల్సిందే. అంతేకాదు గుండె జబ్బుల నివారణ, రక్తపోటు నియంత్రణలోనూ ఇది కీలకం. ఎముకలు దృఢంగా ఉండడానికి, మూత్ర పిండాల్లో రాళ్లు ఏర్పడకుండా నిరోధించడానికి తోడ్పడుతుంది. శరీరంలో ఉండే పొటాషియంలో చాలా వరకు కణాల అంతర్భాగంలో ఉంటుంది. పొటాషియం స్థాయిలు బాగా పెరిగినా.. బాగా తగ్గినా కూడా ఇబ్బందే. దీనివల్ల గుండెపోటు వచ్చే ప్రమాదమూ ఉంటుంది. పొటాషియం లోపం వల్ల కండరాలు బలహీనమైపోతాయి. అది తీవ్రమైతే పక్షవాతం వచ్చే ప్రమాదం ఉంటుంది. హైపర్ థైరాయిడిజం సమస్య తలెత్తుతుంది.



పాలు, అరటిపండ్లు, టామాటా, నారింజ, పుచ్చకాయ, బంగాళదుంప, చిలగడదుంప, పాలకూర, ఆకుపచ్చని కూరగాయలు, బఠాణీ, చిక్కుడు వంటి గింజలు, ఓఆర్ఎస్ పౌడర్ వంటి ఎలక్ట్రోలైట్ ద్రవాల్లో పొటాషియం ఎక్కువగా లభిస్తుంది. ఇది సాధారణ వ్యక్తులకు రోజుకు 3.5 గ్రాముల వరకు అవసరం. చిన్న పిల్లలు, గర్భిణులకు మరింత ఎక్కువగా అంటే 4.7 గ్రాముల వరకు అందాలి. అయితే దీర్ఘకాలం పాటు పొటాషియం ఎక్కువ మోతాదులో అందడం వల్ల గుండెకు చేటు కలుగుతుంది. రక్త పరీక్షల ద్వారా శరీరంలో పొటాషియం స్థాయిలను తెలుసుకోవచ్చు. బీడీలు, సిగరెట్లు, ఖైనీల వంటి పొగాకు ఉత్పత్తులు, ఆల్కాహాల్ కారణంగా.. సరైన పోషకాహారం తీసుకోకపోవడం, కొన్ని రకాల మందుల వినియోగం వల్ల శరీరంలో పొటాషియం లోపం ఏర్పడుతుంది. దీనిని హైపోకాలేమియా అంటారు. లోపం ఉన్నవారు ఆహారంలో మార్పులు, సప్లిమెంట్ల ద్వారా తీసుకోవచ్చు. ఇక మూత్ర పిండాలు దెబ్బతినడం, కొన్ని రకాల మందులు, అధికంగా పొటాషియం ఉండే ఆహారం తీసుకోవడం వంటి కారణాల వల్ల శరీరంలో పొటాషియం స్థాయి పరిమితికి మించి పెరుగుతుంది. దీనివల్ల కండరాల బలహీనత, గుండె కొట్టుకునే వేగంలో మార్పులు, చివరికి గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంటుంది. రక్తపోటు నియంత్రణకు క్లోరిన్ (క్లోరైడ్) : శరీరంలో ద్రవాల స్థితిని సమతూకంగా ఉంచేందుకు క్లోరైడ్ అత్యవసరం. అంతేగాకుండా కండరాల పనితీరుకు, రక్త పోటును నియంత్రణలో ఉంచడానికి ఇది తోడ్పడుతుంది. అయితే సాధారణంగా క్లోరైడ్ లోపం ఏర్పడడం చాలా అరుదు. ఎందుకంటే మనం నిత్యం ఉపయోగించే అన్ని రకాల ఆహార పదార్థాల్లోనూ ఉప్పును వినియోగిస్తాం. దాని నుంచి తగిన మోతాదులో క్లోరైడ్ అందుతుంది. క్లోరైడ్ కు ప్రధాన వనరు మనం సాధారణంగా వినియోగించే ఉప్పు. దీంతోపాటు వెన్న, ఆలివ్, మొక్కజొన్న బ్రెడ్, ఆలూ చిప్స్ వంటి ప్రాసెస్డ్ ఆహారం, మాంసంలోనూ లభిస్తుంది. సాధారణ వ్యక్తులకు రోజుకు ఒక గ్రాము (1000 మిల్లీగ్రాముల) క్లోరైడ్ అవసరం. క్లోరిన్ స్వతహాగా విషపూరితమైన పదార్థం. అది పరిమితికి మించితే ప్రమాదకరంగా మారుతుంది. అయితే ఆహారం ద్వారా అధికంగా అందే క్లోరిన్ ను శరీరం ఎప్పటికప్పుడు విసర్జిస్తూ ఉంటుంది.

ఎదుగుదలకు తోడ్పడే మెగ్నీషియం .. శరీరంలో ఎముకలు, దంతాల నిర్మాణానికి.. నాడులు, కండరాల పనితీరు సరిగా ఉండడానికి మెగ్నీషియం అత్యవసరం. ముఖ్యంగా శరీరంలో వివిధ అవయవాలు విడుదల చేసే ఎంజైములు క్రియాశీలం కావడంలో ఇది కీలకపాత్ర పోషిస్తుంది.

# తరచూ అలెర్జీ సమస్యలు... ఎందుకని?

ఈ రోజుల్లో ఎక్కడ చూసినా... అలెర్జీ అన్న పదం వినిపిస్తూనే ఉంటుంది. మన చుట్టూ ఉన్న వారిలో చాలా మందిలో ఈ సమస్య కనిపిస్తుంది. తుమ్ములు, దగ్గు, ముక్కు కారటం, దురదలు ఇలా అలెర్జీ వలన కనిపించే లక్షణాలు, సమస్యలు చాలా మందికి అనుభవమే. ప్రపంచ వ్యాప్తంగా 10 నుంచి 30 శాతం మంది వరకు అలెర్జీ బాధితులే. ఆధునిక కాలంలో బాగా విస్తరించిపోయిన ఈ సమస్య గురించి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

అలెర్జీ అంటే ఏంటి...? ఆహారం, పుప్పొడి రేణువులు, దుమ్ములోని పురుగులు (డస్ట్ మైట్స్), మందులు, ఇలా ఎన్నో వాటి వల్ల ఈ సమస్య వస్తుంటుంది. రోగ నిరోధక వ్యవస్థ అన్నది మన శరీరంలో అతి క్లిష్టమైన వ్యవస్థ. వైరస్, బ్యాక్టీరియా, టాక్సిన్ల (ఫారీన్ సబ్ స్టాన్స్/ఫారీన్ ఇన్వేడర్స్) నుంచి మన శరీరాన్ని కాపాడుతూ ఉండే వ్యవస్థ. అలెర్జీ కారకాలు మన శరీరంలోకి చొరబడడం ఆలస్యం వీటిని హానికారకాలుగా గుర్తించిన ఆ క్షణమే రోగ నిరోధక వ్యవస్థ వాటిపై దాడి మొదలు పెడతుంది.



ఉదాహరణకు ఓ పుప్పొడి రేణువు (అలెర్జీ కారకం) మన శరీరంలోకి ప్రవేశించిందనుకోండి. అప్పుడు రోగ నిరోధక వ్యవస్థ ఆ పుప్పొడి ఎక్కడ ఉందో గుర్తిస్తుంది. దానిపై పోరాడేందుకు యాంటీబాడీలను ఉత్పత్తి చేస్తుంది. ఈ యాంటీ బాడీలనే ఇమ్యునోగ్లోబులిన్లు (వీటిలోనూ ఐజీఈ, ఐజీజీ, ఐజీఎం, ఐజీఏ రకాలున్నాయి) అంటారు. ఈ యాంటీబాడీలు కణాల్లోకి ప్రయాణం చేసి పుప్పొడిపై దాడికి గాను రసాయనాలను విడుదల చేస్తాయి. ఇవే అలెర్జీ రియాక్షన్ కు కారణం అవుతాయి. ఈ రియాక్షన్ ముక్కు, ముక్కు నాసికా కుహరములలోను, గొంతు, ఊపిరితిత్తులు, చెవులు, కడుపు, చర్మంలోపల లక్షణాలకు దారితీస్తుంది. కొన్ని పదార్థాలే ఎందుకు అలెర్జీకి దారితీస్తాయి, వేరేవి ఎందుకు కారణం కావన్న దానికి ఇంత వరకు కచ్చితమైన కారణాలు నిర్ధారణ కాలేదు. అలాగే, కొందరు అలెర్జీకి లోనైతే, అవే కారకాలు మరికొందరిలో అలెర్జీకి దారితీయకపోవడం వెనుకనున్న కారణాలను కూడా పరిశోధనలు ఇతమిద్ధంగా తేల్చలేదు.



అలెర్జిక్ రైనైటిస్ (ముక్కు కారటం), అలెర్జిక్ కంజెంక్టివైటిస్ (కంటి దురదలు, అలెర్జీలు), అలెర్జిక్ ఆస్తమా, యుర్టికేరియా (హైవ్స్), ఫుడ్ అలెర్జీలు. ఇవి అతి సాధారణంగా, ఎక్కువగా కనిపించే అలెర్జీలు. అలెర్జీ కారకాలను గాలి ద్వారా పీల్చవచ్చు. ఆహారం ద్వారా కడుపులోకి తీసుకోవచ్చు. మందులు లేదా పురుగు కాటు ద్వారా చర్మం ద్వారా శరీరంలోకి ప్రవేశించొచ్చు. ఏ మార్గం ద్వారా శరీరంలోకి ప్రవేశించాయన్నదాన్ని బట్టి అలెర్జీ లక్షణాలు కనిపిస్తాయి. ఉదాహరణకు ఆహారంలో అలర్జీ కారకాలుంటే దాన్ని తీసుకున్నప్పుడు విడుదలయ్యే మీడియేటర్స్ చర్మంపై దద్దుర్లకు కారణమవుతాయి. అలెర్జిక్ రైనైటిస్ : అలెర్జిక్ వ్యాధుల్లో ఎక్కువగా కనిపించే సమస్య ఇది. కాలానుగుణంగా లేదా ఎప్పుడూ ఉండొచ్చు. దీన్ని హేఫీవర్ అని కూడా అంటుంటారు. అదే పనిగా తుమ్ములు, ముక్కు కారటం, ముక్కులు మూసుకుపోవడం, ముక్కులో, కళ్లల్లో, నోటి పై భాగంలో దురద ఉంటుంది. ఈ సమస్య ఎప్పుడూ వేధిస్తుంటే ఇంట్లో ఉండే డస్ట్ మైట్స్, పెంపుడు జంతువులు, బూజు కారణం కావొచ్చు. ప్రధానంగా గాలిలో చేరిన అలెర్జీ కారకాలు శ్వాస తీసుకునే సమయంలో ముక్కుల్లో చేరడం వల్ల ఈ సమస్య నిరంతరం వేధిస్తుంటుంది. అలెర్జీ కారకాలు ముక్కులోపలికి చేరిన తర్వాత కణజాలం వాపునకు గురవుతుంది. ఈ అలెర్జీకి కళ్లు, చెవులు, సైనస్ తోనూ సంబంధం ఉంటుంది. యుర్టికేరియా (దద్దుర్లు) : చర్మంపై ఎర్రటి దద్దుర్లు కనిపిస్తాయి. పెద్దగా లేదా చిన్నగా ఉండొచ్చు. దురద ఉంటుంది. కొన్ని రకాల ఆహార పదార్థాలు, మందుల వల్ల ఈ సమస్య ఏర్పడుతుంది. చిన్నారుల్లో వైరల్ ఇన్ఫెక్షన్ వల్ల కూడా రావచ్చు. అలెర్జిక్ కంజెంక్టివైటిస్ : అలెర్జీ కారకాలకు కళ్లు స్పందించినప్పుడు ఏర్పడే లక్షణాలు కళ్లు ఎర్రబారడం, దురద, వాపు. నీరు కారడం, కనుగుడ్డు చుట్టుపక్కల, కను రెప్పల లోపలి వైపు భాగంలో వాపు, మంట వుంటాయి. ఆస్తమా : ఆస్తమా అన్నది దీర్ఘకాలిక, ఎడతెగని ఊపిరితిత్తుల సమస్య.

దగ్గు, ఛాతీ బిగపట్టినట్టు ఉండడం, శ్వాస సరిగా తీసుకోలేకపోవడం, పిల్లికూతలు తదితర లక్షణాలు కనిపిస్తాయి. ఆస్తమా లక్షణాల్లో శ్వాస నాళా ల్లో వాపు వచ్చి అవి కుచించుకుపోతా యి. దాంతో శ్వాస కష్టంగా అనిపిస్తుంది. ఆస్తమా సమస్య ఉన్న 78 శాతం మందిలో అలెర్జిక్ రైనైటిస్ కూడా ఉంటుంది. ఈ రెండింటికీ ఒకదానితో ఒకటి సంబంధం ఉంది. ఎక్కువ మందిలో అలెర్జిక్ రైనైటిస్ తోనే మొదలై ఆస్తమాగా మారుతుంది. ఆస్తమా ఉన్న వారికి శ్వాసకోస ఇన్ఫెక్షన్లు వస్తే పరిస్థితి మరింత తీవ్రతరం అవుతుంది.

ఫుడ్ అలెర్జీ : ఫుడ్ అలెర్జీ ఉన్న వారికి కొన్ని రకాల ఆహార పదార్థాలు సరిపడవు. దీంతో ఆ పదార్థాలు తీసుకున్నప్పుడు అందులో ఉండే అలెర్జీ కారకాలపై పోరాడేందుకు రోగ నిరోధక వ్యవస్థ స్పందిస్తుంది. ఆవు పాలు, గుడ్లు, వేరు శనగ, గోధుమ, సోయా, చేపలు, షెల్ ఫిష్, నట్స్ లో ఉండే కాంపోనెంట్స్ వల్ల ఫుడ్ అలెర్జీలు వచ్చే అవకాశం ఉంది. యాంటీబయోటిక్స్ (పెన్సిలిన్), యాస్పిరిన్, ఐబూప్రోఫెన్ తరహా యాంటీ ఇన్ఫ్లమ్మేటరీ ఔషధాల వల్ల కూడా అలెర్జిక్ రియాక్షన్లు వచ్చే ప్రమాదం ఉంది.

సైనసైటిస్ :నాసికా కుహరములలో (ముక్కుకు అనుసంధానంగా ముక్కు పక్క న కంటి కింద భాగంలో ఉండేవి) వాపునే సైనసైటిస్ అంటారు. సైనసైటిస్ సమస్యలో ఇలా వాపు కారణంగా రంధ్రాలు మూసుకుపోతాయి. అవి ఫ్లూయిడ్ తో పూడుకుపోతాయి. అప్పుడు క్రిములు వృద్ధి చెంది ఇన్ఫెక్షన్ కు దారితీస్తాయి. తలనొప్పి, ముక్కు భాగంలో నొప్పి, ముక్కు కారడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

తీవ్రమైన అలెర్జిక్ రియాక్షన్స్ : అనాఫిలాక్సిస్ అనేది తీవ్రమైన ప్రాణాంతక అలెర్జిక్ రియాక్షన్. ఆహార పదార్థాలు, పురుగులు కుట్టడం, మందుల వల్ల ఈ రియాక్షన్ రావచ్చు. ఒకే సమయంలో ఒకటికి మించిన ప్రాంతాల్లో ఈ రియాక్షన్ వచ్చే అవకాశాలూ ఉన్నాయి. వేడిగా ఉండడం, ఎర్రబారడం, ఎర్రగా ర్యాష్ ఉండి దురద పెట్టడం, శ్వాస సమస్య, గొంతు పట్టేసినట్టు ఉండడం, ఆందోళన, వాంతులు, డయేరియా, తిమ్మిర్లు వంటివి కనిపిస్తాయి. కొందరిలో రక్తపోటు పడిపోయి షాక్ కు లోను కావచ్చు. ఈ రియాక్షన్ కు వెంటనే చికిత్స ఇప్పించాలి. లేకుంటే ప్రాణాంతకం అవుతుంది.

అలెర్జీలు కనిపిస్తే ఏం చేయాలి...? అలెర్జీ సమస్యలు కనిపిస్తే ఇమ్యునాలజిస్ట్ లేదా ఎండీని సంప్రదించాలి. కుటుంబ ఆరోగ్య చరిత్ర, శారీరక పరిశీలన, చర్మ పరీక్ష, రక్త పరీక్షల ద్వారా వైద్యులు అలెర్జీ కారకాలను గుర్తిస్తారు. ఆ తర్వాత దాన్ని కంట్రోల్ చేసేందుకు ట్రీట్ మెంట్ కు ప్లాన్ చేస్తారు. ఇంజెక్షన్లు, టాబ్లెట్లు సూచించవచ్చు. యాంటీ హిస్టామిన్స్, నాసల్ యాంటీ హిస్టామిన్స్, నాసల్ కార్టికోస్టెరాయిడ్ డ్రాప్స్, ఆస్తమాలో ఇన్ హేలర్స్, ఓరల్ స్టెరాయిడ్స్ ఇలా మందులు సూచిస్తారు. ఇవి కూడా దీర్ఘకాలం పాటు వాడాల్సి ఉంటుంది. దాదాపు చాలా రకాల అలెర్జీలకి శాశ్వత నిర్మూలన లేదు. వాటిని అదుపు చేయడం వరకే చికిత్స. అలెర్జీలకు సమర్థవంతమైన చికిత్స కోసం ప్రపంచవ్యాప్తంగా ఎన్నో పరిశోధనలు జరుగుతూనే ఉన్నాయి. కానీ, ఇంతవరకూ వాటిని పూర్తిగా నిర్మూలించే సమర్థవంతమైన చికిత్సలు సాధ్యం కాలేదు. పిల్లల్లో ఆహారం, మందుల పరంగా ఉన్న అలెర్జీలు తర్వాత కాలంలో వాటంతట అవే కనుమరుగు అయ్యే అవకాశం ఉంటుంది.

ఎవరికి రిస్క్ : అలెర్జీలు ఏ వయసులోనయినా రావచ్చు. ఆహార పరమైన అలెర్జీలు మాత్రం చిన్న వయసులోనే మొదలవుతాయి. కుటుంబ చరిత్ర, జెనెటిక్స్ ప్రధాన పాత్ర పోషిస్తాయి. తల్లిదండ్రులకు అలెర్జీలు ఉంటే పిల్లలకూ అవి రావడానికి ఎక్కువ అవకాశాలుంటాయి. సహజంగా జన్మించడం కాకుండా, సిజేరియన్ ద్వారా పుట్టిన పిల్లలకు అలెర్జీల రిస్క్ ఎక్కువగా ఉంటుంది. నివారణ : పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించాలి. ఇది ఈ రోజు దాదాపుగా అసాధ్యం. ఇంట్లో ఉండే డస్ట్ మైట్స్ వల్ల అలెర్జీలు వస్తుంటే తేమ తక్కువ ఉండేలా చూసుకోవడంతోపాటు వారానికోసారి బెడ్ షీట్స్, పిల్లో కవర్స్, బ్లాంకెట్లను వేడినీటితో వాష్ చేయాలి. ఇంట్లో పెంపుడు జంతువుల కారణంగా అలెర్జీలు వస్తుంటే వాటిని ఇంట్లో లేకుండా చూసుకోవాలి. అలాగే, ఇంట్లో పీల్చే వాయువును స్వచ్ఛంగా మార్చేందుకు ఎయిర్ ప్యూరిఫయర్లు మార్కెట్లో ఉన్నాయి.

# విశుద్ధ భక్తులుగా మార్చే భక్తిమంత్రం దామోదర దివ్య

పరమ పవిత్రమైన కార్తీకమాసానికే 'దామోదర మాసమని' కూడా పేరు. వైష్ణవ సంప్రదాయాన్ని పాటించేవారిలో కొందరు ఈ ప్రత్యేక మాసాన్ని పౌర్ణమినుండి పౌర్ణమివరకు, మరికొందరు అమావాస్యనుండి అమావాస్య వరకు జరుపుకుంటారు. ఈ మాసం పొడుగునా భక్తులు శ్రీకృష్ణుడిని దామోదరుడిగా కొలవడం విశేషం. తల్లి యశోద చేతిలో బద్ధుడై తాడుతో రోకలికి కట్టేయించుకున్న చిన్ని కృష్ణుని లీలనే 'దామోదర లీల'గా ప్రసిద్ధి చెందింది. ఆ విశేషాలే ఈవారం ఇక్కడ.

గోష్టే దామోదర ఇతి గోపీభిః పరిగీయత

శ్రీకృష్ణునికిగల ఈ దామోదర నామం గొప్పతనాన్ని ఈ శ్లోకం చక్కగా వివరించింది. శ్రీకృష్ణుడు ఏ విధంగా భక్త పరాధీనుడో 'దామోదర లీల' చాటుతుంది. శ్రీకృష్ణుడు దేవాదిదేవుడైనా, దేవతామూర్తులు అందరూ వారి ఆధీనంలోనే వున్నా తన విశుద్ధభక్తురాలైన యశోదమ్మకు మాత్రం తానే బద్ధుడయ్యాడు. అదెలా అన్నదే ఇక్కడ అత్యంత ఆసక్తికరం. యశోదా కృష్ణుల మధ్యగల ఈ వాత్సల్యరసాన్ని శ్రీల ప్రభుపాదులవారు గొప్పగా వ్యాఖ్యానించారు. 'దేవదేవుడైన శ్రీకృష్ణుని లీలలతో కలిగే సంభ్రమాశ్చర్యాలకు ఇదొక ఉదాహరణ. సకల సర్వావస్థలలోనూ భగవంతుడు భగవంతుడే. తాను దేవాదిదేవుడైనా సరే, తన శుద్ధభక్తుని ముందు మాత్రం ఒక ఆటవస్తువుగా మారతాడు. విశుద్ధభక్తులైనవారు కేవలం అంతటి నిర్మలమైన ప్రేమభావనతోనే శ్రీకృష్ణునికి భక్తిపూర్వక సేవలు చేస్తారు. ఆ సమయంలో ఆ శుద్ధభక్తులు ఒక్కోసారి భగవంతుని నిజస్థితినీ మరచిపోతుంటారు. సహజ అనురాగంతో, అప్రయత్న పూర్వకంగా, ఐశ్వర్యభావ రహితంగా వారు చేసే ఆరాధనలను భగవంతుడు మరింత ప్రియంగా స్వీకరిస్తాడు.

భగవంతుడు ఎప్పుడు అతిప్రసన్నుడవుతాడు?

సాధారణంగా, ఎక్కువ మంది భక్తులు భగవంతుణ్ణి ఐశ్వర్యభావంతోనే సేవిస్తుంటారు. కానీ, భక్తుడు తన విశుద్ధమైన ప్రేమానురాగాల కారణంతో 'భగవంతుడు తనకన్నా అంత ముఖ్యుడు కాదని' తలుస్తుంటాడు. అప్పుడే ఆ దేవదేవుడు అతిప్రసన్నుడవుతుంటాడు. ఆదిధామమైన గోలోక బృందావనంలో ఇలాంటి భావనలోనే దామోదర లీలలు సాగాయి. కృష్ణుని స్నేహితులు అతనిని తమలో ఒకనిగానే భావించారు. మర్యాదపూర్వకమైన ప్రత్యేకతలు చూపాలని అనుకోలేదు. అదే విధంగా, విశుద్ధభక్తులైన శ్రీకృష్ణుని తల్లిదండ్రులుకూడా అతనిని తమ పిల్లాడిలానే భావించారు. తల్లిదండ్రుల చివాట్లనూ 'వేదమంత్రాల ప్రార్థనలకన్నా ప్రియంగా' విన్నాడు. జనసామాన్యాన్ని ఆకర్షించే నిమిత్తం దివ్యధామమైన గోలోక బృందావనంలోని తన నిత్యలీలలను ప్రదర్శించేందుకు ఆ దేవదేవుడైన శ్రీకృష్ణుడు ఈ భౌతిక జగత్తులో అవతరించినపుడు తన తల్లి యశోదకు సంపూర్ణ ఆధీనతనే ప్రదర్శించాడు. వెన్నకుండలను పగులగొట్టి అందులోని వెన్నను మిత్రులకు, తోటి ఆటగాళ్లకు, బృందావనంలోని భాగ్యవంతమైన కోతులకు పంచి పెట్టి, యశోదమ్మ కూడబెట్టిన వెన్నను పాడు చేసేవాడు.

కన్నీటి పర్యంతమైన కృష్ణుడు

యశోదమ్మ అది చూసి, ప్రేమతో తన పుత్రునిపట్ల ఒక బూటకపు శిక్షను ప్రదర్శించాలని అనుకుంది. సాధారణంగా, ఇండ్లలో జరిగే విధంగా 'ఒక తాడు తెచ్చి బంధిస్తున్నానని' కృష్ణుడిని భయపెట్టింది. యశోదమ్మ చేతిలోని తాడును చూసి భగవంతుడు భయంతో తల దించుకొని, సామాన్య బాలుని వలె ఏడవటం ప్రారంభించాడు. ఆ కన్నీటితో కంటి కాటుక చెదరిపోయింది. కన్నీరు చిన్నిబుగ్గలపై ఏకధాటిగా కారసాగింది. శ్రీకృష్ణుని దివ్యస్థితిని గురించి తెలిసిన కుంతీదేవికి ఈ సన్నివేశం అత్యంత ప్రియంగా తోచింది. వాస్తవానికి, శ్రీకృష్ణుడు భయానికే భయం కలిగించేవాడైనా తనను శిక్షించాలనుకున్న తల్లిని చూసి భయపడ్డాడు. కుంతీదేవికి ఆ దేవదేవుని దివ్యత్వం తెలుసు. యశోదమ్మ ఇవేవీ పట్టించుకోలేదు. ఆమె స్థితి కుంతీదేవికన్నా ఉన్నతమైంది. యశోదమ్మ భగవంతుడినే తన పుత్రునిగా పొంద గలిగింది. అయితే, తన పుత్రుడు భగవంతుడనే విషయాన్ని





యశోదమ్మ మరచిపోయేలా చేసింది ఆ దేవదేవుడే. ఒకవేళ ఆమెకు శ్రీకృష్ణుని దివ్యత్వమే తెలిసి వుంటే అతనిని శిక్షించడానికి సంకోచించేది. కానీ, తాను తన ప్రియమైన తల్లిముందు బాల్యచేష్టలను ప్రదర్శించాలని శ్రీకృష్ణుడు తలచడం వల్ల ఆ విషయాన్ని యశోదమ్మ మరచిపోయేలా చేశాడు.

ఎంతటి అదృష్టవంతురాలో..

ఆ తల్లి తనయుల నడుమ వాత్సల్య భావన అక్షరాలకు అందనిది. అత్యంత సహజాతి సహజంగా అది వెల్లడైంది. ఈ సంఘటనను తలచుకున్న కుంతీదేవి మోహపరవశురాలైంది. ఆ తల్లీ తనయుల ప్రేమను కీర్తించడం కన్నా మరొకటి చేయలేకపోయింది. సర్వశక్తి సంపన్నుడైన శ్రీకృష్ణుడినే ప్రియపుత్రునిగా అదుపులో వుంచగలిగిన యశోదమ్మ ప్రేమస్థితి అద్వితీయం, అనిర్వచనీయం. చరాచర జగత్తులోని సమస్త ప్రాణులకూ ముక్తిని ప్రసాదించేవాడైన ఆ దేవదేవునితో బ్రహ్మదేవుడు గాని, పరమశివుడు గాని, చివరకు అర్ధాంగి సాక్షాత్తు లక్ష్మీదేవి గాని పొందని దుర్లభమైన కృప తల్లి యశోద పొందింది (శ్రీమద్భాగవతం: 10.9.20). శ్రీల ప్రభుపాదవంటి గొప్ప విశుద్ధభక్తుని మార్గనిర్దేశకత్వంలో 'మనమూ శ్రీకృష్ణునిపై అంతటి గొప్పభక్తిని కలిగివుందాం'.

అంతటి నిర్మల భక్తుడు మాత్రమే కృష్ణభక్తిని జాతి, కుల, మత బేధాలకు అతీతంగా సమస్త మానవాళికీ ప్రసాదించగలడు.

భగవంతుడు ఒక్కడే!

ఎంతోమంది తాము భగవంతుడవ్వాలనే కోరికతో ఆధ్యాత్మికంగా అనేక ప్రయత్నాలు చేస్తుంటారు. అలాంటి వారికి చివరకు మిగిలేది వట్టి ప్రయాస మాత్రమే. ఎందుకంటే, జీవాత్మ ఎన్నటికీ భగవంతుడు కాలేడు గనుక. భగవంతుడనేవాడు ఎన్నటికీ ఒక్కడే. జీవాత్మలమైన మనమంతా భగవంతుని అంశా స్వరూపులం. పరమాత్మ ముందు జీవాత్మ అత్యంత అల్పం. కేవలం మనలోని అహంకారమే మనం పరమాత్మతో సమానమనే భావనను కలిగిస్తుంటుంది. ఇది మానవుని అతిపెద్ద భ్రమ. కానీ, భక్తులు మాత్రం తమకుగల విశుద్ధమైన ప్రేమతో యశోదమ్మలా భగవంతుణ్ణే జయిస్తుంటారు. ఇది శ్రీకృష్ణుడు తన భక్తులపై చూపే కారుణ్యవర్షం. యశోదమ్మ పొందిన ఈ మహద్భాగ్యాన్ని శుకముని కొనియాడిన తీరు అపురూపం.




## సకల ఐశ్వర్య ప్రదాయకం

# ఓం శ్రీం శ్రియై నమః


సువర్ణవృద్ధిం కురు మే గృహే శ్రీః
సుధాన్యవృద్ధిం కురు మే గృహే శ్రీః
కళ్యాణవృద్ధిం కురు మే గృహే శ్రీః
విభూతి వృద్ధిం కురు మే గృహే శ్రీః

ధనం, ధాన్యం, పుత్రులు, మిత్రులు, బంధువులు, వాహనాలు, భృత్యులు, దాసీజనం మొదలైన వానిని 'అష్ట ఐశ్వర్యాలు' అని పూర్వకాలంలో అనేవారు. ప్రస్తుత కాలంలో ఆరోగ్యం, సంతోషం, సంతృప్తి, ప్రశాంతత, ధైర్యం, జ్ఞానం, విద్య, శక్తి మొదలైన వానిని 'అష్ట ఐశ్వర్యాలు'గా గుర్తించాల్సి ఉంది. మొదటివి కనిపించే ఐశ్వర్యాలు కాగా, తర్వాతివి కనిపించకుండా మనలోనే ఉండి మనలను ప్రేరేపించి, మన స్థాయిని పెంచే ఐశ్వర్యాలు. ఇవన్నీ మనలో, మనతోనే ఉండాలంటే మనం వాటికి మూలమైన పాంచభౌతిక శక్తితో కలిసి ఉండాలి. కనిపించే సంపదలన్నీ అనుభవిస్తుంటే అయిపోతుంటాయి. కనిపించని సంపదలు ఎంత అనుభవించినా తరగకుండా ఉంటాయి. సంతోషం, ధైర్యం, ఆరోగ్యం, జ్ఞానం మొదలైన వాటన్నిటికీ లెక్కలు కట్టడం అసాధ్యం. ఇవి తరగని సంపదలు. ఇంకా పెరుగుతూనే ఉంటాయి. వాటిని ఇంకా పెంచుకుంటూ పోవాలి. అవి పెరుగుతుంటేవ్యక్తిలో శక్తి పెరిగి, ఆనందాత్ముడవుతుంటాడు.

మనలోని, మన చుట్టూ వున్న పాంచభౌతిక శక్తికే 'శ్రీం' అని పేరు. ఆ శక్తితో మనం ఎంత ఎక్కువసేపు గడిపితే అంతగా మనలోకి ప్రసరించి, మన మానసిక, భౌతిక శరీరాలను సమన్వయం చేస్తుంది. ఈ లోకంలో మనం శక్తివంతులం అనిపించుకోవాలంటే శరీరానికి, మనసుకు రెండిటికీ శక్తి ఉండాల్సిందే. పార్వతిగా, లక్ష్మిగా, సరస్వతిగా భావించే మూలరూపమైన ఆ 'శ్రీమాత'ను నిరంతరం ఉపాసిస్తే ఈ కనిపించే, కనిపించని సంపదలు, ఐశ్వర్యాలన్నీ మనతోనే ఉంటాయి. పాంచభౌతిక శక్తిలోనే సంపదలన్నీ ఇమిడి ఉంటాయి. అందుకే ఆ శక్తి స్వరూపిణి అయిన శ్రీమాతను 'ఓం శ్రీం శ్రియై నమః' అనే మంత్రంతో ఆరాధిద్దాం. ధన కనక వస్తు వాహన పుత్ర పౌత్రాది దృశ్య సంపదలు అపరిమితంగా మనతో చేరడానికి శక్తి, జ్ఞానం, ధైర్యం, సంతృప్తి మొదలైన ఆదృశ్య సంపదలు మనతోపాటే ఉండటానికి కనీసం ఒక గంట ఈ జపం చేద్దాం. అవసరాన్నిబట్టి దీక్షతో లక్షల సంఖ్యలో జపిస్తే సర్వ దారిద్ర్యాలు దూరమవుతాయి.


# శ్రీ అరవిందుల తత్త దర్శనం!

సాధన త్రికరణ శుద్ధిగా వుంటే యోగమార్గంలో ఫలితం నూరు శాతం లభిస్తుంది. 1926లో ఇవాళ్టి (24 నవంబర్) రోజున రాత్రి 8 గంటల వేళ శ్రీకృష్ణుడు నేరుగా నడిచి వచ్చి శ్రీ అరవిందుని హృదయంలోకి ప్రవేశించాడు. ఆయన తుదిశ్వాస విడిచేవరకు పరమాత్మ అక్కడే నివాసమున్నాడు. ప్రతి సంవత్సరం '24 నవంబరు'ను శ్రీ అరవిందాశ్రమం వారు 'సిద్ధిదినం'గా పాటిస్తారు. నిజానికి ఈ రోజును 'శ్రీకృష్ణారవింద సంయోగ దినం'గా భావించాలి. శ్రీ అరవిందులకు 1908 ప్రాంతంలో విష్ణు భాస్కర లేలే అనే యోగి పుంగవునితో పరిచయమైంది. లేలే మహాశయుడు తనకు హఠయోగం నేర్పాడు. ధ్యానమార్గాన్ని చూపాడు. 'ధ్యానం వేళ ఆలోచనలేవీ పెట్టుకోవద్దు. నీ మెదడును నువు బయటి పదా ర్థం వలె చూస్తూ ఉండు. మెదడులోకి ఆలోచనలు ఒకటొకటిగా వస్తుంటవి. అవి నీ అంతర్నేత్రానికి కనపడుతూ వుంటాయి. వచ్చిన ఆలోచనలను వచ్చినట్టుగా బయటకు పారద్రోలు. తదుపరి నీ మేధ నిశ్చలమవుతుంది' అన్నది ఆ గురువు ఉద్బోధ. శ్రీ అరవిందులు అక్షరాలా దీనిని అమలు జరిపారు. ధ్యానం మొదలుపెట్టిన మూడోరోజే తథాగతుడు ప్రవచించిన నిర్వాణస్థాయికి శ్రీ అరవిందులు చేరుకొన్నారు. అలీపూర్ కుట్రకేసులో విచారణ ఖైదీగా ఆయన కారాగారవాసం అనుభవించారు. అక్కడ వారికేమీ పనిలేదు. విష్ణు భాస్కర లేలే ఉపదేశించిన మార్గంలో పూర్తిస్థాయిలో సాధన చేశారు. గీతాధ్యయనమూ చేశారు. కారాగారంలో ఆయనకు 'శ్రీకృష్ణ దర్శనం' లభించింది. ఆయనకు తోటి ఖైదీలు, పోలీసులు, జైలరు, తనకు అనుకూలంగా-ప్రతికూలంగా కేసును వాదిస్తున్న ప్రతి ఒక్కరూ శ్రీకృష్ణునివలెనే కనపడసాగారు. తన పక్షాన తాను ఒక్క వాక్యమైనా మాట్లాడలేదు. న్యాయమూర్తి శ్రీ అరవిందుని నిరపరాధిగా విడుదల చేశారు. ఈ అనుభవంతో ఆయన జీవితలక్ష్యమే మారిపోయింది. అరవిందుని



కార్యరంగం స్వాతంత్ర్య పోరాటం నుండి ఆధ్యాత్మిక రంగానికి మారింది. 'మన్ను తిన్నాడని' బాలకృష్ణునిపై అభియోగం. 'తినలే'దన్నాడు కన్నయ్య. 'నోరు తెరువు చూస్తా' అన్నది యశోద. ఆ చిన్నినోట్లో పద్నాలుగు భువనాలు ఆమెకు దర్శనమిచ్చాయి. శ్రీ అరవిందులు తన ధ్యానసాధనలో వీటినే దర్శించారు. అక్కడి వాతావరణ పరిస్థితులు, జీవుల స్థితిగతులను అన్నిటినీ ఆయన ఆంగ్లభాషలో రచించిన 'సావిత్రి' మహాకావ్యంలో మనం చదువవచ్చు. 'మహాభారతం'లోని 'సావిత్రి-సత్యవంతుల' కథ అంతా ఆయనకు దృశ్యకావ్యంలా దర్శనమిచ్చింది. సృష్టి, స్థితి, లయలకు చెందిన సరంజామా మొత్తం వారికి ఆ కథలో గోచరించింది. ఈ భూమిపై నివసించే జీవజాల మంతటికీ ఉత్కృష్ట ప్రాణి మానవుడేనని మనందరి విశ్వాసం. శ్రీ అరవిందుల దృష్టిలో మనం అధమశ్రేణి మానవులం. ఉత్కృష్ట మానవుడింకా ఉద్భవింపవలసే వున్నది. మన దేహంలోని జీవాత్మ.. పరమాత్మ స్వరూపమే అని మనలో కొందరం భావిస్తున్నాం. ఉత్కృష్ట మానవుడు ఈ భావనను నిరంతరమూ అనుభవిస్తుంటాడు. ఈ అనుభవానికి సంబంధించిన అనుభూతికి మినహాయింపులు ఉండవు. భూలోకంలోని మానవులందరూ స్వర్లోక జీవులకువలె తాము పరమాత్మ అంశ అన్న నిరంతర స్పృహతో జీవిస్తుంటారన్న మాట. 'అతిమానస అవతరణం' ద్వారా ఈ ప్రక్రియ సాధ్యమవుతు ందని శ్రీ అరవిందులు చెప్పి వున్నారు. దానికోసం వారు తమ తపస్సు మొత్తాన్ని ధారపోశారు. మనం చేసే ప్రతి పనినీ భగవం తుడు మన ఎదురుగా నిల్చొని చూస్తున్నాడన్న భావనతో చేస్తే చాలు,'అతి మానసఅవతరణం' సాకారమై భువి దివిగా మారిపోతుంది.

# రాశిఫలాలు




**మేషం**

ఇతరులకు ఇబ్బందిని కలుగజేసే పనులను మానుకోవాల్సి వస్తుంది. వృత్తిలో ఇబ్బందులను అధిగమిస్తారు. మీరుచేసే ప్రతి పనిలో వ్యతిరేక ఫలితాలు కలుగకుండా జాగ్రత్త అవసరం. నూతనకార్యాలు ప్రారంభించకుండా ఉంటే మంచిది. ధైర్యసాహసాలతో నూతనకార్యాలు ప్రారంభిస్తారు.

**వృషభం**

విందులు, వినోదాలకు దూరంగా ఉండటం మంచిది. ఆకస్మిక ధననష్టం కలిగే అవకాశం ఉంది. మానసిక ఆందోళనతో ఉంటారు. కుటుంబంలో మార్పును కోరుకుంటారు. ప్రతి చిన్న విషయంలో ఆటంకాలు ఎదురవుతాయి. ఆరోగ్యం గురించి ప్రత్యేక శ్రద్ధ అవసరం.

**మిథునం**

కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. సహనం వహించడం అన్నివిధాలా మేలు. బంధు, మిత్రులతో విరోధం ఏర్పడకుండా జాగ్రత్తపడటం మంచిది. అనవసర ధనవ్యయంతో రుణప్రయత్నాలు చేయాల్సి వస్తుంది. అనారోగ్య బాధలకు ఔషధసేవ అవసరం.

**కర్కాటకం**

కుటుంబంలో చిన్నచిన్న గొడవలు వచ్చే అవకాశం ఉంది. పరిస్థితిని మీ అదుపులో ఉంచుకోవాలి. ప్రయాణాల్లో అప్రమత్తత అవసరం. ఆర్థిక ఇబ్బందులను అధిగమించడానికి రుణప్రయత్నాలు చేస్తారు. బంధు, మిత్రుల సహాయ సహకారాలు ఆలస్యంగా లభిస్తాయి.

**సింహం**

మనోధైర్యాన్ని కోల్పోకుండా జాగ్రత్త వహించడం అవసరం. నూతనకార్యాలకు ఆటంకాలు ఏర్పడతాయి. కోపాన్ని తగ్గించుకుంటే మంచిది. కఠిన సంభాషణవల్ల ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఇతరులకు హాని తలపెట్టే కార్యాలకు దూరంగా ఉంటారు.

**కన్య**

కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. ఆకస్మిక ధనలాభంతో రుణబాధలు తొలగిపోతాయి. సమాజంలో మంచిపేరు సంపాదిస్తారు. ఇతరులు మిమ్మల్ని ఆదర్శంగా తీసుకోవడానికి కృషిచేస్తారు. స్త్రీలు, బంధు, మిత్రులను కలుస్తారు.

**తుల**

మనస్సు చంచలంగా ఉంటుంది. బంధు, మిత్రులతో విరోధం ఏర్పడకుండా జాగ్రత్త పడటం మంచిది. అకాల భోజనం వల్ల అనారోగ్య బాధలను అనుభవిస్తారు. ఆకస్మిక కలహాలకు అవకాశం ఉంటుంది. చెడు సహవాసానికి దూరంగా ఉండటానికి ప్రయత్నించాలి.

**వృశ్చికం**

మిక్కిలి ధైర్య సాహసాలు కలిగి ఉంటారు. సూక్ష్మబుద్ధితో విజయాన్ని సాధిస్తారు. మీ పరాక్రమాన్ని ఇతరులు గుర్తిస్తారు. శత్రుబాధలు తొలగిపోతాయి. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేర్చుకుంటారు. ముఖ్యమైన వ్యక్తులను కలుస్తారు. ఆకస్మిక లాభాలు ఉంటాయి.

**ధనుస్సు**

అనుకోకుండా కుటుంబంలో కలహాలు ఏర్పడే అవకాశం ఉంది. అశుభవార్తలు వినాల్సి వస్తుంది. ఆకస్మిక ధననష్టం జరుగకుండా జాగ్రత్తపడటం మంచిది. మనస్తాపానికి గురవుతారు. ప్రయాణాల్లో అప్రమత్తత అవసరం. నూతనకార్యాలు వాయిదావేసుకోక తప్పదు.

**మకరం**

బంధు, మిత్ర విరోధం ఏర్పడకుండా జాగ్రత్త వహించడం మంచిది. మానసిక ఆందోళన అధికమవుతుంది. అనారోగ్య బాధలను అధిగమిస్తారు. అనవసర నిందలతో అపకీర్తి వస్తుంది. స్థిరమైన నిర్ణయాలు తీసుకోలేరు. నూతనకార్యాలకు ప్రణాళికలు వేస్తారు.

**కుంభం**

కోరుకునేది ఒకటైతే జరిగేది మరొకటవుతుంది. అనారోగ్య బాధలు స్వల్పంగా ఉన్నాయి. వేళ ప్రకారం భుజించడానికి ప్రాధాన్యమిస్తారు. చంచలంవల్ల కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. మనోనిగ్రహానికి ప్రయత్నించాలి. పిల్లలపట్ల ఏమాత్రం అశ్రద్ధ పనికిరాదు.

**మీనం**

మీ మంచి ప్రవర్తనను ఇతరులు ఆదర్శంగా తీసుకుంటారు. ప్రయత్న కార్యాలన్నింటిలో విజయాన్ని సాధిస్తారు. దైవదర్శనం చేసుకుంటారు. స్థిరాస్తులకు సంబంధించిన సమస్యలు పరిష్కరించుకుంటారు. కళలందు ఆసక్తి పెరుగుతుంది. నూతన వస్తు, వస్త్ర ఆభరణాలను పొందుతారు.